
తెలుగు డిజిటల్ దినపత్రిక
# సిరి
...People Voice | www.siridaily.com
బుధవారం, మే 28, 2025 | సంపుటి-1 సంచిక-167 పేజీలు-12
The Largest Readers Local Digital Daily



## ప్రభుత్వ పథకాలు ప్రజల్లోకి తీసుకెళ్లాలి

- పథకాల అమలులో కలెక్టర్లు కీలకపాత్ర పోషించాలి
- పేదలకు చుట్టంలా భూ భారతి చట్టం
- ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి ధరల నియంత్రణ కమిటీ ఏర్పాటు
- లబ్ధిదారులకు టోకెన్ ద్వారా ఉచిత ఇసుక సరఫరా
- నకిలీ విత్తనాలు అమ్మేవారిపై పీడీయాక్ట్ నమోదు చేయాలి
- పంటసాగుకు ఎరువులు, విత్తనాల కొరత రాకుండా చర్యలు
- జిల్లా కలెక్టర్లతో సీఎం వీడియో కాన్ఫరెన్స్

8



గత వర్షాకాలంలో శెట్టికుంటలో నీటిలో మునిగిన నిర్మాణాలు...(ఫైల్)... రౌండప్‌లో శెట్టికుంట నిర్మాణాలు

# శెట్టికుంటను మింగిన 'ఖల్'నాయకులు!



శెట్టి కుంటలో చేపట్టిన నిర్మాణాలు వ్యూ..



తూతూ మంత్రంగా కాంపౌండ్ వాల్‌ను కూల్చివేస్తున్న అధికారులు..(ఫైల్)

- పదేళ్ల క్రితం నిర్మాణాల కూల్చివేతలు
- జేబులు తడిపితే... జేసీబీలు దరిజేరవు
- అమీన్‌పూర్ మున్సిపల్, రెవెన్యూ శాఖల అవినీతి వ్యాపారం
- అక్రమాలకు వత్తాసు పలుకుతున్నది ఎవరు ?
- మౌనం వహిస్తున్న జిల్లా అధికారులు



## సర్వే నంబర్ 947లో అక్రమ నిర్మాణాలు

సంగారెడ్డి జిల్లా అమీన్‌పూర్‌లోని అక్రమ నిర్మాణాలు అధికారులకు మూడు పువ్వులు ఆరు కాయలుగా మారాయి. పైసలిస్తే చాలు ఈ ప్రాంతంలో ఏ పనైనా ఇట్టే జరగదన్న సందేహమే లేదు. ప్రభుత్వ భూములు, చెరువులు, కుంటలు వాటి పరివాహాక ప్రాంతాలు ఇలా చెప్పుకుంటూ పోతే ఎలాంటి అక్రమమైనా అమీన్‌పూర్‌లో సక్రమం చేసుకోవచ్చు. అమీన్‌పూర్ మున్సిపాలిటీ పరిధిలో గత పదేళ్లుగా అందరి కళ్ల ముందు జరుగుతున్న అక్రమాలను ఏ ఒక్క అధికారి కూడా ఆపలేక పోతున్నారంటే ఇక్కడ పరిస్థితి ఏంటో, ఎలా ఉందో అర్థం చేసుకోవచ్చు. ఓ వైపు మున్సిపల్ అధికారులు మరోవైపు రెవెన్యూ అధికారులు అందిన కాడికి దోచుకుంటూ అక్రమాలకు సపోర్ట్ చేస్తుండడంతో చెరువులు, కుంటలు ఎఫ్టీఎల్, బఫర్ జోన్లు నామ రూపాలు లేకుండా పోతున్నాయి.

- (ప్రత్యేక ప్రతినిధి-సిరిన్యూస్)

వివరాలు 3లో



## భూ సేకరణ వేగవంతం చేయాలి

రీజినల్ రింగ్ రోడ్డు, నిమ్జ్ పూర్తయితే ఉపాధి అవకాశాలు

- పరిసర ప్రాంతాలు అభివృద్ధి
- మారనున్న జహీరాబాద్ రూపురేఖలు
- భూ బాధితులకు నష్టపరిహారం అందిస్తాం
- సంగారెడ్డి జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు

2



## కాంగ్రెస్‌కు ప్రజలు గుణపాఠం చెప్పాలి

- స్థానిక సంస్థల ఎన్నికల్లో చిత్తుచిత్తుగా ఓడించాలి
- పద్మశాలి మహిళలు ఆర్థికంగా ఎదగాలి
- సొంత డబ్బులు రూ. 5 లక్షలతో 50 కుట్టు మిషన్స్ ఇస్తున్నా..
- మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీష్ రావు

9

## జూన్ 2న కవిత కొత్త పార్టీ?

- తండ్రి పదేళ్ళు దోచుకున్నారు..
- మరో దోపిడీకే కవిత రెండో పార్టీ
- దయ్యాలున్నట్లు పదేళ్ళలో తెలియలేదా ?
- ఎంపీ రఘునందన్ రావు

6



# భూ సేకరణ వేగవంతం చేయాలి

- రీజినల్ రింగ్ రోడ్డు, నిమ్జ్ పూర్తయితే ఉపాధి అవకాశాలు
- పరిసర ప్రాంతాలు అభివృద్ధి
- మారనున్న జహీరాబాద్ రూపురేఖలు
- భూ బాధితులకు నష్టపరిహారం అందిస్తాం
- సంగారెడ్డి జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు



**సంగారెడ్డి ప్రతినిధి, మే 27 (సిరి న్యూస్):** రీజనల్ రింగ్ రోడ్డు, నిమ్జ్ పూర్తయితే జిల్లాలో ఉద్యోగ, ఉపాధి అవకాశాలు మెరుగుపడతాయి. మంగళవారం కలెక్టరేట్ లో మిని సమావేశ మందిరంలో రెవిన్యూ, నిమ్జ్ ప్రత్యేక అధికారులతో భూసేకరణపై కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. జిల్లాలో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన నిమ్జ్, రీజినల్ రింగ్ రోడ్డు ఏర్పా టు కోసం అవసరమైన భూసేకరణ పనులు వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు అన్నారు. నిమ్జ్ కు12500 ఎకరాలకి 7500 ఎకరాలు భూ సేకరణ చేసి సేకరించిన భూమికి రక్షణ కంచెను ఏర్పాటు చేయాలన్నారు. రీజినల్ రింగ్ రోడ్ పూర్తయితే రవాణా సులభతరం అవుతూ విద్య వాణిజ్య, వ్యాపార అభివృద్ధి జరుగుతుందన్నారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన నిమ్జ్ ఏర్పాటుతో మారుమూల ప్రాంతాలైన జహీరాబాద్ నియోజకవర్గాల రూపురేఖలు మారిపోతాయి అన్నారు. నిమ్జ్ ఏర్పాటుతో ఈ ప్రాంతంలో ఉద్యోగ ఉపాధి అవకాశాలు మెరుగు పడతాయన్నారు. ప్రభుత్వ నియమ నిబంధనల ప్రకారం నిమ్జ్ ఏర్పాటుకు భూములు ఇచ్చిన వారికి నష్టపరిహారం అందించే కార్యక్రమాలు చేపట్టనున్నట్లు కలెక్టర్ తెలిపారు. ఈ విషయంపై ఆయా గ్రామా లలో ప్రజలకు అవగాహన కల్పించి భూ సేకరణ ప్రక్రియ వేగవంతం అయ్యేలా అధికారులు చర్యలు చేపట్టాలని కలెక్టర్ ఈ సందర్భంగా అధికారులకు విజ్ఞప్తి చేశారు. ఈ ప్రాజెక్టు కోసం ఇప్పటివరకు ఆయా మండలాలలో గ్రామాల వారీగా చేసిన భూసేకరణ వివరాలను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఇంకా ఎంత సేకరణ చేయాల్సి ఉంది అన్న వివరాలను కలెక్టర్ ఆయా మండలాల రెవెన్యూ అధికారులను అడిగి తెలుసుకున్నారు. అన్ని గ్రామాలలో ప్రాజెక్టుకు అవసరమైన భూసేకరణ పనులు వేగవంతంగా చేసి నిమ్జ్ ప్రాజెక్టు సకాలంలో ప్రారంభమయ్యేలా చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ (రెవిన్యూ) మాధురి, నిమ్జ్ ప్రత్యేక అధికారి రాజు, జహీరాబాద్ ఆర్డిఓలు, తహసిల్దార్లు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# అడ్మిషన్లను పెంచే దిశగా కృషిచేయాలి

- సంగారెడ్డి ఎమ్మెల్యే చింత ప్రభాకర్



**సంగారెడ్డి ప్రతినిధి, మే 27 (సిరి న్యూస్) :** సంగారెడ్డి పోతిరెడ్డిపల్లిలోని ప్రభుత్వ పాఠశాలలో ఉపాధ్యాయుల శిక్షణ కేంద్రాన్ని మంగళవారం ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ పరిశీలించారు. ఉపాధ్యాయుల శిక్షణ జరుగుతున్నతీరును అడిగి తెలుసుకున్నారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ మాట్లాడుతూ... సెలవు రోజుల్లో కూడా స్కూల్ అసిస్టెంట్ ఉపాధ్యాయులు, ప్రధానోపాధ్యాయులు శిక్షణ శిబిరాలకు రావడం అభినందనీయం ప్రైవేట్ పాఠశాలకు ధీటుగా పోతిరెడ్డిపల్లి ప్రభుత్వ పాఠశాల ఉంది. విద్యా బోధనా ఫలితాలు అద్భుతం ఉపాధ్యాయుల కృషితో ఎంతో మందిని ప్రయోజకులుగా చేసిన మీకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ప్రైవేట్ పాఠశాలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలలు ఉండే విధంగా కృషిచేయాలన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్యను పెంచి, నాణ్యమైన విద్యను అందించే ప్రణాళికలు తయారు చేసుకోవాలి. ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల సంఖ్య పెంచే విధంగా కృషి చేయాలి విద్యార్థుల తల్లిదండ్రుల తర్వాత ఉపాధ్యాయుల పాత్ర ప్రధాన భూమిక పోషిస్తుందన్నారు. ఈ పోటీ తత్వంలో మీయొక్క అనుభవాన్ని రంగరించి విద్యార్థులకు మంచి బోధన అందించాలి.. గతంలో బడికి రాని విద్యార్థులను ఇంటి వరకు వెళ్ళి ఎందుకు రావడం లేదని అడిగే.. ఇప్పుడు ఆ పరిస్థితి లేదు.. ప్రభుత్వ పాఠశాల ప్రచారాన్ని పెంచాలని, పాఠశాల అభివృద్ధిలో ప్రధానోపాధ్యుల పాత్ర కీలకం... శిక్షణలో నేర్చుకున్న అంశాలను పాఠశాలలో అమలు చేయాలన్నారు. ఈకార్యక్రమంలో డీఈవో వెంకటేశ్వర్లు, సీడీసీ మాజీ చైర్మన్ లు కాసాల బుచ్చిరెడ్డి, విజేందర్ రెడ్డి, ఎంఈఓ విద్యాసాగర్, పట్టణ కార్యదర్శి నర్సింలు, మాజీ కౌన్సిలర్ రామప్ప, ఎర్రోళ్ల చిన్న, మల్లేశం ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.



# అధిక మొత్తంలో ధాన్యం కొనుగోలు

- 66,133 మంది రైతుల ఖాతాల్లో 501 కోట్లు జమ
- జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్

**మెదక్ కలెక్టరేట్, 27 మే (సిరి న్యూస్) :** జిల్లాలో గత సంవత్సరం కంటే ఈసారి అధిక మొత్తంలో 2,75,392 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేసినట్లు కలెక్టర్ రాహుల్ రాజ్ మంగళవారం ఒక ప్రకటన ద్వారా తెలిపారు. మంగళవారం మెదక్ జిల్లాలో ధాన్యం కొనుగోలు నిర్వహణపై కలెక్టర్ మాట్లాడుతూ... జిల్లాలో ఇప్పటివరకు 02లక్షల 75వేల 392 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేసి 66,133 మంది రైతులకు 501 కోట్ల రూపాయలు రైతుల ఖాతాల్లో జమ చేశామన్నారు. గత సంవత్సరం ఇదే సమయానికి రెండు లక్షల 48 వేల 374 మెట్రిక్ టన్నులు మాత్రమే కొనుగోలు చేసి 57657 మంది రైతులకు 423.73 కోట్ల రూపాయలు రిలీజ్ చేయడం జరిగింది అన్నారు. గతంలో కంటే మెరుగ్గా జిల్లాలో కొనుగోలు ప్రక్రియ నిర్వహించినట్లు వివరించారు. కొనుగోలు కేంద్రాల్లో తడిసిన ధాన్యాన్ని కూడా కొనుగోలు చేస్తామని రైతులు ఎవరు అధైర్య పడవద్దని భరోసా కల్పించారు. క్షేత్రస్థాయిలో అధికారులు పర్యటించి ధాన్యం కొనుగోలులో ఎటువంటి అసౌకర్యం కలుగకుండా రైతులకు అవగాహన కల్పిస్తున్నామని, చివరి గింజ వరకు కొనుగోలు చేస్తామని హామీ ఇచ్చారు.




# సరిహద్దు చెక్‌పోస్టుల తనిఖీ

- పశువుల అక్రమ రవాణాను నియంత్రణే లక్ష్యం
- జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్

**సంగారెడ్డి ప్రతినిధి, మే 27 (సిరి న్యూస్) :** బక్రీద్ పండుగ సందర్భంగా గోవుల, పశువుల అక్రమ రవాణ జరగకుండా జిల్లా సరిహద్దు ప్రాంతాలైన కంది, ముత్తంగి చెక్ పోస్ట్ లను జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా చెక్ పోస్ట్ సిబ్బందితో మాట్లాడుతూ.. ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా తనిఖీ చేస్తూ, పశువుల అక్రమ రవాణ జరగకుండా చూడాలని అన్నారు. విధి నిర్వహణలో అప్రమత్తంగా ఉండాలని, నైట్ టైమ్ చెక్ పోస్ట్ నందు విధులు నిర్వహించే సిబ్బంది, లైట్ బాటన్, రెఫ్లెక్షన్ జాకెట్ ధరించాలని సూచించారు.

# బోరుకు మరమ్మతులు


సిరి న్యూస్ ఎఫెక్ట్






**గుమ్మడిదల, మే 27 (సిరి న్యూస్):** మంచినీటి బోరు చెడిపోయి 15 రోజులు అవుతున్న మరమ్మతులు చేపట్టడం లేదంటూ సిరి న్యూస్ డిజిటల్ దినపత్రిక లో వచ్చిన కథనానికి పంచాయతీ అధికారులు స్పందించి మరమ్మతులు చేపట్టారు. గుమ్మడిదల మండల పరిధిలోని కానుకుంట గ్రామంలోని తోటపల్లి కాలనీలో మంచినీటి బోరు చెడిపోయి 15 రోజులు అవుతున్న మరమ్మతులు చేపట్టడం లేదంటూ కాలనీవాసులు తెలిపిన సమాచారం మేరకు సిరి దినపత్రికలో ప్రచురించడం జరిగింది. అందుకు గాను పంచాయతీ అధికారులు స్పందించి మరమ్మతులను చేపట్టారు. నూతనంగా స్టార్టరు ఏర్పాటు చేశారు.. కానీ వర్షంపడిన సమయంలో కాలిపోయే అవకాశం ఉంది.. బోరుకు ఉపయోగించే స్టార్టర్ ను బాక్సులో ఏర్పాటు చేసినట్లయితే వర్షానికి బోరు చెడిపోయే అవకాశం ఉండదని కాలనీ ప్రజలు తెలిపారు.

సిరి ఎఫెక్ట్



గత వర్షాకాలంలో శెట్టి కుంటలో నీటిలో మునిగిన నిర్మాణాలు...(ఫైల్)... రౌండప్‌లో శెట్టికుంట నిర్మాణాలు

# శెట్టికుంట ను మింగిన 'ఖల్'నాయకులు!

## సర్వే నంబర్ 947లో అక్రమ నిర్మాణాలు



- పదేళ్ల క్రితం నిర్మాణాల కూల్చివేతలు
- జేబులు తడిపితే... జేసీబీలు దరిజేరవు
- అమీన్‌పూర్ మున్సిపల్, రెవెన్యూ శాఖల అవినీతి వ్యాపారం
- అక్రమాలకు వత్తాసు పలుకుతున్నది ఎవరు ?
- మౌనం వహిస్తున్న జిల్లా అధికారులు

**సంగారెడ్డి జిల్లా అమీన్‌పూర్‌లోని అక్రమ నిర్మాణాలు అధికారులకు మూడు పువ్వులు ఆరు కాయలుగా మారాయి. పైసలిస్తే చాలు ఈ ప్రాంతంలో ఏ పనైనా ఇట్టే జరగదన్న సందేహమే లేదు. ప్రభుత్వ భూములు, చెరువులు, కుంటలు వాటి పరివాహక ప్రాంతాలు ఇలా చెప్పుకుంటూ పోతే ఎలాంటి అక్రమమైనా అమీన్‌పూర్‌లో సక్రమం చేసుకోవచ్చు. అమీన్‌పూర్ మున్సిపాలిటీ పరిధిలో గత పదేళ్లుగా అందరి కళ్ల ముందు జరుగుతున్న అక్రమాలను ఏ ఒక్క అధికారి కూడా ఆపలేక పోతున్నారంటే ఇక్కడ పరిస్థితి ఏంటో, ఎలా ఉందో అర్థం చేసుకోవచ్చు. ఓ వైపు మున్సిపల్ అధికారులు మరోవైపు రెవెన్యూ అధికారులు అందిన కాడికి దోచుకుంటూ అక్రమాలకు సపోర్ట్ చేస్తుండడంతో చెరువులు, కుంటలు ఎఫ్టీఎల్, బఫర్ జోన్లు నామ రూపాలు లేకుండా పోతున్నాయి.**

- (ప్రత్యేక ప్రతినిధి-సిరిన్యూస్)



శెట్టి కుంటలో చేపట్టిన నిర్మాణాలు వ్యూ..



పటాన్‌చెరు నియోజకవర్గం అమీన్‌పూర్ మున్సిపల్ పరిధిలోకి వచ్చే శెట్టి కుంట పదేళ్లుగా ఇక్కడి అధికారుల అవినీతికి ఉదహారణగా నిలవడం అందిరినీ ఆలోచింపజేస్తోంది. సర్వే నంబర్ 947 లోని శెట్టికుంటను ఆక్రమించి 2013 లో ఓ వెంచర్ ప్రారంభమైంది. అక్కడ ఏర్పాటైన వెంచర్ పూర్తిగా అక్రమమని అప్పటి సంగారెడ్డి ఆర్డీఓ 2015 లో దాదాపు 60 నిర్మాణాలను నేలమట్టం చేశారు. కానీ అప్పటి నుండి ఈ పదేళ్లలో అదే అక్రమ వెంచర్‌లో దాదాపు 200 నిర్మాణాలు పూర్తయ్యాయి. శెట్టి కుంట వాటర్ బాడీని పూర్తిగా ఆక్రమించి వేసి న సదరు వెంచర్‌లో నేటికీ నిర్మాణాలు కొనసాగుతున్నా మున్సిపల్, రెవెన్యూ అధికారులు స్పందించకపోవడం విడ్డూరం. వందల ఫిర్యా దులు వచ్చినా తమకేమి పట్టనట్లు అమ్యామ్యాలకు అలవాటు పడ్డ అధికారులు అటు వైపు చూడకపోవడం శోచనీయం.

### జేబులు నింపితే జేసీబీలు రావు

ఇలావుండగా గత నెల రోజుల క్రితం సదరు 947 వెంచర్‌లోకి జేసీబీలు తీసుకొని హడావిడిగా వెళ్లిన అధికారులు రెండు నిర్మాణాలను తూతూ మంత్రంగా కూల్చి వెళ్లిపోయారు. మళ్లీ వారం రోజుల క్రితం కూడా జేసీబీలతో వెళ్లిన అధికారులు రేలింగ్ వాల్స్, గేట్ల గోడలు రెండింటిని కూల్చి తామేదో అక్రమ నిర్మాణాలన్నింటినీ నేలమట్టం చేసినట్లుగా వెళ్లిపోయారు. కాగా సర్వే నంబర్ 947 శెట్టికుంట నిర్మాణాలన్నీ అక్రమాలే అని తెలిసి అధికారులు ఇంటికి ఇంత అంటూ లెక్కలు వేసి వసూళ్ళు చేస్తూ ఆ నిర్మాణాలను టచ్ చేయకుండా వెళ్లిపోయారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. పాత వెంచర్‌లోనే కాక పక్కనే ఉన్న స్థలంలో కూడా నిర్మాణాలు మొదలైనా అధికారులు మాత్రం అక్రమార్కులతో కుమ్మక్కై వాటి జోలికి వెళ్లడం లేదనే విమర్శలు ఉన్నాయి. జేబులు నింపిన అక్రమార్కులు తమ జోలికి అధికారులు రారని, ఎదైనా చేసుకోవచ్చనే ధీమాలో ఉండటం అందరినీ ఆలోచింపజేస్తోంది.

### 947 సర్వే నంబర్‌లో అక్రమాలను కప్పి పుచ్చుతోంది ఎవరు ?

శెట్టికుంటను ఆక్రమించి సర్వే నంబర్ 947 లో వేసిన వెంచర్‌లో ఈ అక్రమాలన్నింటినీ కొంతమంది కప్పి పుచ్చే ప్రయత్నాలు చేస్తున్నారనే ఆరోపణలు గట్టిగా వినిపిస్తున్నాయి. గతంలో రాజకీయ పలుకుబడి ఉన్న ఓ యువ నేత వెంచర్‌కు అంకురార్పన చేసినా ప్రస్తుతం సదరు వెంచర్‌లోని ఇద్దరు వ్యక్తులు మొత్తం తతంగం నడిపిస్తున్నట్లు తెలుస్తోంది. అక్రమ వెంచర్ అని తెలిసినా దొడ్డిదారిలో చేయిస్తూ తామే దగ్గరుండి నిర్మాణాలను పూర్తి చేయించి కోట్ల రూపాయలకు అమ్ముకుంటున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు. లోకల్ అధికారులను కూడా వారే మ్యానేజ్ చేస్తూ వారు కడుతున్న నిర్మాణాల వద్దకు ఎవ్వరూ రాకుండా చూసుకుంటు న్నట్లు తెలుస్తోంది. అంతేగాక కొంత మంది అమాయకులకు అక్కడి నిర్మాణాలను అంటగట్టి అన్నీ తామే చూసుకుంటామని లక్షలు వసూళ్లు చేస్తున్నారనే విమర్శలు వినిపిస్తున్నాయి. ఈ కుట్రలో వెంచర్‌కు చెందిన ఓ వ్యక్తి, మరో మహిళ ప్రధానంగా ఉన్నారని, వారే అధికారుల విషయంలో సెటిల్‌మెంట్లు చేస్తున్నారనేది మరో ప్రధానమైన ఆరోపణ వినిపిస్తోంది. ఏదిఏమైనా శెట్టి కుంట 947 సర్వే నంబర్‌లో అక్రమ నిర్మాణాలను ఆపే ధైర్యం ఏ ఒక్కరికీ లేకపోవడం...ఈ విషయంలో జిల్లా కలెక్టర్, ఇతర అధికారులు సైతం మౌనం వహించడం ప్రభుత్వానికి, అధికార వ్యవస్థలకు చెడ్డ పేరనే చెప్పుకోవాలి. ఇప్పటికైనా ఆ నిర్మాణాలకు అడ్డుకట్ట పడుతుందో లేదో వేచి చూడాలి.



తూతూ మంత్రంగా కాంపౌండ్ వాల్‌ను కూల్చివేస్తున్న అధికారులు..(ఫైల్)

# పాడి రైతులకు కేంద్రం సాయం

- ఉపాధిహామీ పథకం కింద పశువుల షెడ్ల నిర్మాణం



**పాపన్నపేట, మే 27 (సిరి న్యూస్) :** పాడి రైతులను ఆదుకోవడానికి కేంద్ర ప్రభుత్వం మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా పశువుల షెడ్ల నిర్మాణానికి ఆర్థిక సహాయం అందిస్తోంది. గ్రామీణ ప్రాంతాల్లో జాబ్ కార్డు ఉన్న పశు పోషకులు ఈ పథకం కింద షెడ్లను నిర్మించుకోవచ్చు. ఒక్కో పశువుల షెడ్డు నిర్మాణానికి గరిష్టంగా రూ. 76వేల నుండి రూ. 80వేల వరకు మంజూరు చేస్తారు. ఇది పశువులకు ఎండ, వానల నుండి కాపాడటానికి రైతులకు ఎంతగానో ఉపయోగపడుతుంది. ఈ సంవత్సరం ఇప్పటివరకు 13 మంది రైతులు పశువుల షెడ్లను పూర్తి చేశారు, మరో 15 నిర్మాణ దశలో ఉన్నాయి. మండలంలో వాస్తవంగా 60 షెడ్లు నిర్మించాల్సి ఉండగా, ఇప్పటివరకు 30 మంది రైతులు మాత్రమే షెడ్ల నిర్మాణానికి ముందుకు వచ్చారు. బిల్లుల చెల్లింపు షెడ్ల నిర్మాణం బేస్‌మెంట్, లెంటల్, రూఫ్ లెవల్ వంటి వివిధ దశలలో జరుగుతుంది. ఈ దశల ఆధారంగా రైతులకు బిల్లులు చెల్లిస్తారు. నిర్మాణం పూర్తయిన తర్వాత, ఉపాధి హామీ పథకం అధికారులు, పంచాయతీ కార్యదర్శి కలిసి లబ్ధిదారులకు మొత్తం బిల్లులను అందజేస్తారు.

## రైతులు ముందుకు రాకపోవడానికి కారణాలు

ఉపాధి హామీ పథకంలో పనులు చేస్తే బిల్లులు సకాలంలో రావనే ఉద్దేశంతో చాలా మంది రైతులు పశువుల షెడ్ల నిర్మాణానికి ముందుకు రావడం లేదని తెలుస్తోంది. అలాగే, ఆర్థిక ఇబ్బందులు కూడా ఒక కారణం. మండల పరిధిలో ఎక్కువ మంది పశువులున్న రైతులు ఉన్నప్పటికీ, చాలా మందికి షెడ్ల నిర్మాణం అవసరమైనా ఆర్థిక కారణాల వల్ల ముందుకు రాలేకపోతున్నారు.

## షెడ్డు నిర్మాణానికి అర్హతలు, అవసరమైన పత్రాలు, కావాల్సిన అర్హతలు

జాబ్ కార్డు, తెల్లరేషన్ కార్డు కలిగి ఉండాలి. ఐదెకరాల కంటే తక్కువ భూమి ఉన్న చిన్న, సన్నకారు రైతులు మాత్రమే అర్హులు. ఆవులు, ఎద్దులు, గేదెలు వంటి పశువులు కలిగి ఉండాలి. కోళ్లు అయితే 50 కన్నా ఎక్కువగా ఉండాలి. పశువుల షెడ్డు అవసరమని గ్రామ పంచాయతీ నుంచి అనుమతి తీసుకోవాలి. పశువులు కలిగి ఉన్నట్లు పశువైద్యాధికారి నుంచి ధ్రువీకరణ పత్రం తీసుకోవాలి. తెల్లరేషన్ కార్డు, జాబ్ కార్డు, పంచాయతీ అనుమతి , పశువైద్యాధికారి ధ్రువీకరణ పత్రాలతో ఉపాధి హామీ కార్యాలయం, పాపన్నపేటలో దరఖాస్తు చేసుకోవాలి.

## ఏపీవో మైపాల్ రెడ్డి

పాడి రైతులకు పశువుల షెడ్డు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని, దరఖాస్తు చేసుకున్న వారికి షెడ్లు మంజూరు చేస్తున్నామని తెలిపారు. రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని, నిర్మాణ దశలను బట్టి బిల్లులు అందజేస్తామని ఆయన తెలిపారు.

# వర్షం పడితే బురదమయం



**చేగుంట మే 27 (సిరి న్యూస్) :** చేగుంట పట్టణ కేంద్రంలోని స్టేషన్ రోడ్డు, ప్రభుత్వ పాఠశాల ముందు 8వ వార్డు లోగల ముజీబ్ ఇంటి వద్ద ఉన్న మ్యాను వల్ నుండి, టీంక ఇంటి వరకు ఉన్న మ్యాను వల్ పూర్తిగా నిండి పోహినహి, చిన్న వర్షంపడ్డ రోడ్లన్నీ బురదతో నిండి పోతున్నాయని, ఈ కాలనీలో ప్రతి సంవత్సరము ఎప్పుడు వర్షం పడ్డ ఇదే పరిస్థితి అని, రోడ్డుపైకి మోరిలోని బురద, మొత్తము వచ్చి వాకిట్లో నిలబడి ఉంటుం దని దానిని దాటుకుంటూ, అంటించుకుంటూ, కాలనీ వాసులు తమ ఇంటిలోనికి పోవడము జరుగుచున్నదనీ, దీనివలన కాలనీవాసులకు చాలా దుర్గంధం, వేదజల్లుతున్నది అని కాలనీ వాసులు వాపోతున్నారు, కాలనీవాసులు కాలనీలో అడుగుపెట్టాలంటే భయం వేస్తుంది. వర్షం పడ్డప్పుడు ఇంటి నుంచి బయటకు రావాలంటే భయపడుతున్న కాలనీ వాసులు, దీనివలన కాలనీలో క్రిములు, కీటకాలు, దోమలు, ఈగలు ఎక్కువగా వస్తున్నాయి. ఈ విషయాన్ని కాలనీవాసులు అధికారులకు, ఎన్నోసార్లు విన్నవించుకున్నా, ఏ ఒక్కరూ దీనిని పట్టించుకోలేదు, ఇప్పటికైనా అధికారులు స్పందించి, మోరి సమస్యను తీర్చాలని కాలనీవాసులు కోరుతున్నారు.



# పేట ఇన్‌చార్జి ఎంపీడీవోగా షాకీర్ అలీ

**పెద్దశంకరంపేట, మే 27 (సిరి న్యూస్) :** పెద్దశంకరంపేట మండల ఇన్‌చార్జిగా ఎంపీడీవోగా మంగళవారం షాకీర్ అలీ నియమితులయ్యారు. పేట ఎంపీడీవో కార్యాలయంలో ఆయన ఇప్పటి వరకు సూపరింటెండెంట్ గా విధులు నిర్వహిస్తున్న షాకీర్ అలీని ఇన్‌చార్జి ఎంపీడీవోగా అదనపు బాధ్యతలు అప్పగించారు. గతవారం కిందట ఇక్కడ పనిచేస్తున్న ఎంపీడీఓ విఠల్ రెడ్డి అవినీతి నిరోధక శాఖ అధికారులకు పట్టుబడడంతో ఈ పోస్టు ఖాళీ అయింది. దీంతో ఈరోజు సూపరింటెండెంట్‌గా పనిచేస్తున్న శాకీర్ కు అదనపు బాధ్యతలు ఇస్తూ జిల్లా అధికారులు ఆదేశాలు జారీచేశారు. దీంతో ఎంపీడీవో కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శులు, ఇతర సిబ్బంది అతడిని శాలువాతో సన్మానించారు. ఈకార్యక్రమంలో మండల పరిధిలోని ఆయా గ్రామాల పంచాయతీ కార్యదర్శులు వెంకట రాములు, ఎండి పాషా, తదితరులు పాల్గొన్నారు.

# గో వధ చట్టం కఠినంగా అమలు చేయాలి

- పోలీస్, తహసీల్దార్లకు బీజేవైఎం నాయకుల మెమోరాండం

**నార్సింగి, మే 27 (సిరి న్యూస్) :** బీజేవైఎం మండల అధ్యక్షుడు నేనావత్ అశోక్ ఆధ్వర్యంలో నాయకులు గో రక్షణ చట్టాన్ని అమలు చేయాలని ఏఎస్ఐ ఖాజా మిస్బా ఉద్దీన్, ఆర్.ఐ శ్రీధర్ కి వినతి పత్రం అందజేశారు. అనంతరం అశోక్ మాట్లాడుతూ దేశ ఆర్థిక వ్యవస్థ పరిపుష్టి తో మొదలుకుని పర్యావరణ పరిరక్షణ, వ్యవసాయంతో పాటు మానవాళి ఆరోగ్య రక్షణకు గోమాత ఆధారం అని అన్నారు. అలాంటి గోవులను ప్రస్తుతం విచ్చలవిడిగా వధించి ఆహారంగా ఉపయోగించు కుంటున్నారాని, ముఖ్యంగా బక్రీద్ సందర్భంగా గోవధ విచ్చలవిడిగా జరుగుతోందని అన్నారు. గో వధ నిషేధ చట్టాన్ని కఠినంగా అమలు చేయవలసిన ప్రభుత్వ యంత్రాంగం చూసి చూడనట్లుగా వ్యవహరిస్తుందని ఆరోపించారు. రాష్ట్ర ప్రభుత్వం ఇకనైనా స్పందించి గో వద్ద నిషేధ చట్టాన్ని కఠినంగా అమలు చేయాలని బీజేవైఎం నాయకులు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ఉపాధ్యక్షుడు సత్యపాల్ రెడ్డి, జిల్లా కిసాన్ మోర్చా ఉపాధ్యక్షుడు యే న్నం లింగారెడ్డి, బీజేపీ మండల అధ్యక్షుడు చంద్రశేఖర్, లక్ష్మణ్, నర్సింలు, గురుపాదం, రమేష్, హరిబాబు, నరేష్, నితిన్, జగన్ పాల్గొన్నారు.






# ఉచిత ఔట్రీచ్ శిక్షణ

**నర్సాపూర్, మే 27 (సిరి న్యూస్) :** ఎలక్ట్రానిక్స్ విభాగం, ఐఈఈఈ ఎస్ బి & పీ ఈఎస్ సొసైటీ వారి బాగస్వామ్యంతో ఐటీఐ గ్రాడ్యుయేట్ విద్యార్థులకు, పట్టణ, గ్రామీణ ప్రజలకు ప్రజా ప్రయోజనాల కోసం ఒక వారం ఉచిత ఔట్రీచ్ శిక్షణా కార్యక్రమాన్ని బి వి రాజు ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ కాలేజ్ లో నిర్వహిస్తున్నారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సంజయ్ దూబే సమావేశంలో మాట్లాడుతూ.. కార్యక్రమం ప్రాముఖ్యతను వివరిస్తు సమాజ ప్రయోజనం కోసం ఈ రకమైన కార్యకలాపాలను నిర్వహిస్తున్నందుకు ఈఈఈ విభాగం హెచ్ఓడి డాక్టర్ రాయుడిని అభినందించారు. ఈ శిక్షణా కార్యక్రమంలో ఔత్సాహిక వ్యక్తులు మరియు ఔత్సాహికులలో అవగాహన, సాంకేతిక అవగాహనను ప్రోత్సహించడం రంగాలను లక్ష్యంగా పెట్టుకుందన్నారు సౌర విద్యుత్ ఉత్పత్తి , వినియోగం, సౌర వ్యవస్థల నిర్వహణ , విద్యుత్ భద్రతా చర్యలు, విద్యుత్ వాహన సాంకేతికత, దాని అనుసంధానమైన అనువర్తనాలు, క్లీన్ ఎనర్జీ, ఈవీల ద్వారా కార్బన్ ఉద్గారాలపైన సోలార్ పవర్, నిర్వహణ, సేఫ్టీ, ఈవీ టెక్నాలజీ అవగాహన కార్యక్రమం ఉచితంగా అందిస్తున్నామని వాతావరణ అనుకూల సాంకేతికతల పై ప్రజలకు అవగాహన కల్పిస్తుంది.. ఈ వారంరోజుల ఔట్రీచ్ కార్యక్రమాన్ని ఈఈఈ విభాగం అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ చంద్రబాబు సమన్వయం చేస్తారు.. ఈ కార్యక్రమంలో ఎలక్ట్రానిక్ హెచ్‌వోడీ డా. కాటూరి రాయుడు కళాశాల మేనేజర్ బాపి రాజు, ఏవో సురేష్ అన్ని ఐటీఐ విద్యార్థులు, గ్రాడ్యుయేట్ విద్యార్థులు ప్రజలు పాల్గొన్నారు



# కాంగ్రెస్ అభివృద్ధికే మండల కమిటీలు

- క్యాంప్ కార్యాలయంలో నెహ్రూ వర్ధంతి వేడుకలు
- పూలమాల వేసి నివాళులర్పించిన కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు మైనంపల్లి హన్మంతరావు

**మెదక్ కలెక్టరేట్, 27 మే (సిరి న్యూస్):** కాంగ్రెస్ అభివృద్ధికే మండలాల కమిటీలను ఏర్పాటు చేయడం జరుగుతుందని కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు మైనంపల్లి హన్మంతరావు అన్నారు. మంగళవారం స్థానిక ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో నెహ్రూ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం ఫిషరీస్ చైర్మెన్, కమిటీ అబ్జర్వర్ మెట్టు సాయికుమార్, జాతీయ కార్యదర్శి ఉట్ల వరప్రసాద్ ల సమక్షంలో వివిధ మండలాలకు సంబంధించిన కమిటీ నాయకుల పేర్ల జాబితాను అందజేశారు. ఈకార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్, వివిధ మండలాల నాయకులు బొజ్జ పవన్, సుప్రభాత్ రావ్, బ్లాక్ కాంగ్రెస్ మెదక్ అధ్యక్షులు హఫీజ్ మొల్సాబ్, రమేశ్ రెడ్డి, తాజా మున్సిపల్ చైర్మెన్ తొడుపునూరి చంద్రపాల్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మెన్ మేడి మధుసూదన్ రావు, తాజా మాజీ కౌన్సిలర్ లు దుర్గప్రసాద్, లింగం, జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షులు ప్రభాకర్ రెడ్డి, పాపన్నపేట మండల పార్టీ అధ్యక్షులు గోవింద్, శంకర్, హవేలిఘణపూర్ మండల అధ్యక్షులు లక్కరు శ్రీనివాస్, అశోక్ రెడ్డి, ఉమర్, మైసన్, మన్సూర్, బానీ, రాగి అశోక్, శివ రామక్రిష్ణ, అమరసేనా రెడ్డి, హరిత, స్వరూప, ఆరిఫ్, నాగరాజులతో పాటు తదితరులు పాల్గొన్నారు.



# పటిష్ట కార్యచరణ ప్రణాళిక చర్యలు

## మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు



**మెదక్ కలెక్టరేట్, 27 మే (సిరి న్యూస్):** మెదక్, రామయంపేట్ మున్సిపాలిటీల అభివృద్ధి, ప్రజారోగ్య రక్షణ శానిటేషన్ లో భాగంగా పటిష్ట కార్యచరణ ప్రణాళిక ద్వారా చర్యలు చేపడుతున్నట్లు మెదక్ నియోజకవర్గ శాసనసభ్యులు మైనంపల్లి రోహిత్ రావు పేర్కొన్నారు. ఈసందర్భంగా మంగళవారం ఒక ప్రకటన ద్వారా ఆయన మాట్లాడుతూ... మెదక్, రామయంపేట్ రెండు మున్సిపాలిటీల పటిష్ట పర్యవేక్షణకు మెదక్ ఆర్డీవో రమాదేవికి ప్రత్యేక బాధ్యతలు అప్పగించడం జరిగిందని తెలిపారు. వర్షాకాలం దృష్టిలో పెట్టుకొని మెదక్ నియోజకవర్గంలో శానిటేషన్ పై స్పెషల్ డ్రైవ్ చేపట్టామని, ప్రజలకు కీటక జనిత వ్యాధులు, మలేరియా, డెంగ్యూ, విషజ్వరాలు సోకకుండా ఉండేందుకు మెదక్, రామాయంపేట మున్సిపాలిటీలలో శానిటేషన్ పై పటిష్ట కార్యాచరణ ప్రణాళికలతో ప్రజారోగ్య రక్షణకు చర్యలు చేపడతమన్నారు.



# బీఆర్ఎస్ మాజీ సర్పంచ్‌ల అరెస్ట్

**పెద్ద శంకరంపేట, మే 27 (సిరి న్యూస్):** పెండింగ్ బిల్లులు చెల్లించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేసినందుకు పెద్దశంకరంపేటలో మండల పరిధిలోని బీఆర్ ఎస్‌కి చెందిన మాజీ సర్పంచ్‌లను మంగళవారం పోలీసులు అరెస్టు చేశారు. పెండింగ్ బిల్లులను చెల్లించాలని డిమాండ్ చేస్తూ చలో హైదరాబాద్ వెళ్తున్న మాజీ సర్పంచులను పోలీసులు అరెస్ట్ చేశారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ మాజీ సర్పంచులు మాట్లాడుతూ... తాము సర్పంచ్‌గా ఉన్న కాలంలో గ్రామాలలో చేపట్టిన అభివృద్ధి పనులకు సంబంధించిన పెండింగ్ బిల్లులను ప్రభుత్వం వెంటనే తమకు అందజేయాలని పేర్కొన్నారు. మండల పరిధిలోని ఉత్తలూరు, బద్దారం, వీరోజిపల్లి, మాడిచెట్‌పల్లి, గ్రామాలకు చెందిన మాజీ సర్పంచులు శంకర్ గౌడ్, విఠల్ గౌడ్, రవీందర్, అశోక్, తదితరులను పోలీసులు అరెస్టు చేశారు.

# పారిశుద్ధ్యంపై దృష్టి సారించాలి

- సీజనల్ వ్యాధులు సోకకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలి
- మెదక్ ఆర్డీవో రమాదేవి



**మెదక్ కలెక్టరేట్, 27 మే (సిరి న్యూస్):** మున్సిపాలిటీలో పారిశుద్ధ్య నిర్వహణతో పాటు సీజనల్ వ్యాదులు ప్రజలకు సోకకుండా తగిన చర్యలు తీసుకోవాలని మెదక్ ఆర్డీవో రమాదేవి అధికారులకు సూచించారు. మెదక్, రామాయంపేట మున్సిపాలిటీలు ప్రగతి పథంలో నడిచే విధంగా మెదక్ ఆర్డీవో రమాదేవి ప్రత్యేక బాధ్యతలో భాగంగా మంగళవారం రామాయంపేట మున్సిపల్ కార్యాలయాన్ని సందర్శించారు. అనంతరం పారిశుద్ధ్యం, తాగునీరు, వీధిదీపాలు, చెత్తసేకరణ, సీజనల్ వ్యాధులు, ఫాగింగ్ సంబంధిత అంశాలపై సంబంధిత మున్సిపల్ సిబ్బందితో సమీక్షించారు. ఈసందర్భంగా ఆర్డీవో రమాదేవి మాట్లాడుతూ.. మెదక్ రామాయంపేట మున్సిపాలిటీలు ప్రగతి పథంలో నడవాలనే ఉద్దేశంతో మెదక్ నియోజకవర్గ శాసనసభ్యులు ప్రత్యేక చొరవ తీసుకుంటున్నారని అందుకు అనుగుణంగా క్షేత్రస్థాయిలోయిద్ధ ప్రతిపాదికన చేపట్టాల్సిన కార్యక్రమాల గురించి చర్చించారు. వర్షాకాలం ప్రారంభమైనందున శానిటేషన్, క్లోరినేషన్ పై, పారిశుధ్యంపై చర్యలు తీసుకుంటూ ప్రజలకు సీజనల్ వ్యాధులసోకకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు తదితర అంశాలపై సుదీర్ఘంగా వివరించడం జరిగింది. నిరు నిల్వ ఉన్న ప్రదేశాలలో ఆయిల్ బాల్ వేయుటం, ఫాగింగ్ చేయడం, తడి-పొడి చెత్త సేకరణ, నీరు నిలిచిన సామాన్లు, పాత టైర్లు, కూలర్, పాత బూట్లు, కుండలు తదితరుల వస్తువులలో నుండి నిల్వ నీటిని తొలగించడం వంటివి చేయాలన్నారు. దోమల మందు పిచికారి బయోలార్వాను స్ప్రే చేయడం, మురికి కాలువలలోని చెత్తను తొలగించాలని సూచించారు. చేపట్టిన అన్ని అంశాలకు సంబంధించి రోజు తేదీల వారిగా ఎక్కడ ఏం పని చేశారనేది ఒక రిజిస్టర్ లో రాయాలన్నారు. ఈ సమీక్షలో రామాయంపేట మున్సిపల్ కమిషనర్ దేవేందర్, రామాయంపేట తహసీల్దార్ రజని, సంబంధిత మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మహిళా అదృశ్యం



**నర్సాపూర్, మే 27 (సిరి న్యూస్) :** నర్సాపూర్ మండలం బ్రాహ్మణపల్లి గ్రామానికి చెందిన గుండని నాగమణి వయసు (20) సోమవారం అదృశ్యం అయింది. వివరాల్లోకి వెళితే.. మూడు సంవత్సరాలు నుండి ప్రతిరోజు బ్రాహ్మణపల్లి గ్రామం నుండి నర్సాపూర్‌కి వెళ్ళి ఒక స్టీల్ షాప్ లో పనిచేస్తూ ఉండేది, గత నెల రోజుల నుండి ఎటువంటి పని లేకపోవడం తో ఇంటి దగ్గరనే ఉంటుంది సోమవారం మధ్యాహ్నం సమయం లో పని చేసిన షాపులో డబ్బులు తెచ్చుకుంటానని వెళ్లి రాత్రి అయిన తిరిగి రాకపోవడంతో తనకి ఫోన్ చేయగా ఫోన్ స్విచ్ ఆఫ్ వస్తుందని చెప్పారు తండ్రి యాదయ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు దర్యాప్తు చేస్తున్నాము అని ఎస్సై లింగం తెలిపారు.

# జూన్ 2న కవిత కొత్త పార్టీ?






- తండ్రి పదేళ్ళు దోచుకున్నారు..
- మరో దోపిడీకే కవిత రెండో పార్టీ
- దయ్యాలున్నట్లు పదేళ్ళలో తెలియలేదా ?
- ఎంపీ రఘునందన్ రావు హాట్ కామెంట్

**మెదక్ ప్రతినిధి, మే 27 (సిరి న్యూస్) :**కేసీఆర్ కుటుంబంలో రాజకీయ రచ్చ రాజుకుందని వచ్చే జూన్ 2న కవిత సొంత పార్టీ పెట్టనుందని మెదక్ పార్లమెంట్ సభ్యులు రఘునందన్ రావు హాట్ కామెంట్ చేశారు. మంగళవారం జిల్లా పరిధిలోని తూప్రాన్ మండలం వెంకటాయపల్లి గ్రామంలో బ్రాంచ్ పోస్ట్ ఆఫీస్ ప్రారంభోత్సవంలో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ... రాష్ట్రంలో తెరాస పార్టీ ఖాలికానుందని జోస్యం చెప్పారు. చీమలు పెట్టిన పుట్టలో పాములు దూరినట్లు 12 వందల మంది బలిదానాలతో ఏర్పడ్డ తెలంగాణ రాష్ట్రా ప్రతిఫలలను కేవలం ఒక్క కుటుంబం మాత్రమే అనుభవిస్తే పదేళ్ల తర్వాత ప్రజలు ఇంటికి పంపరన్నారు. తెరాస పార్టీలో దేవుడి పక్కన దయ్యాలు ఉంటే ఎన్నేళ్లు ఏమి చేసారని కవితను ప్రశ్నించారు. తెరాస పార్టీ ఖాలి అవుతున్నందున బిడ్డతో కెసిఆర్ కొత్త పార్టీ పెట్టించి అసమ్మతి వాదులను కవిత కొత్త పార్టీలోకి పంపే కొత్త నాటకమని ఆరోపించారు. తండ్రికీ బిడ్డకు మధ్యావర్తులెందుకని ప్రశ్నిస్తూ ఇదంతా ఒక డ్రామా అనీ రాష్ట్రంలో ఉన్న సమస్యలను పక్కదారి పట్టిస్తూ వాళ్లే నాయకులమనే భ్రమ ప్రజల్లో కల్పిస్తున్నారని అన్నారు. జిల్లా బిజెపి పార్టీ అధ్యక్షులు వాల్దాస్ రాధా మల్లేష్ గౌడ్, సిద్దిపేట జిల్లా అధ్యక్షులు బైరి శంకర్, గడ్డం శ్రీనివాస్, రాష్ట్ర, జిల్లా, మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.




# తరుగు లేకుండా ధాన్యం కొనాలి

- రైతుల ఆందోళన
- అధికారుల జోక్యంతో

ఒప్పుకున్న మిల్లు యాజమాన్యం

**నార్సింగి, మే 27 (సిరి న్యూస్) :**మండల కేంద్రంలోని భాగ్యలక్ష్మి రైస్ మిల్లుకు హవేలీ ఘనపూర్ మండలం రాజీ పేట గ్రామానికి చెందిన రైతుల నుంచి సేకరించిన ధాన్యాన్ని గ్రామంలోని పీఏసీఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాల వారు ధాన్యాన్ని విక్రయించారు. అయితే గత ఐదురోజుల క్రితం నార్సింగిలో గల భాగ్యలక్ష్మి రైస్ మిల్లుకు ధాన్యాన్ని తరలించారు. ధాన్యం తడిసిందని తరుగు ఇస్తేనే ధాన్యం దిగుమతి చేసుకుంటానని రైస్ మిల్ యజమాని శ్రీనివాస్ కొనుగోలు కేంద్ర నిర్వాహకులతో డిమాండ్ చేయడంతో, వారు రైతులకు సమాచారం అందించారు. విషయాన్ని తెలుసుకున్న రైతులు రైస్ మిల్‌కు చేరుకొన్నారు. ఆరుగాలం కష్టపడి పండించిన ధాన్యాన్ని తరుగు లేకుండా తీసుకోవాలని రైస్ మిల్ యజమాని శ్రీనివాస్ ను కోరారు. ధాన్యం తడిసినందు వల్ల మొల కెత్తిందని, తరుగు తీయాలని అన్నారు. అందుకు ఒప్పుకొని రైతులు తమకు న్యాయం జరిగే వరకూ జరిగేది లేదంటూ రైస్ మిల్ ద్వారం ముందు బైఠాయించి ఆందోళన చేపట్టారు. ఆందోళన చేపట్టిన విషయాన్ని జిల్లా అదనపు కలెక్టర్ నగేష్ దృష్టికి తీసుకుపోవడంతో స్పందించిన జే.సీ రైతులకు న్యాయం చేయాలని, లేని పక్షంలో రైస్ మిల్ పై చర్యలు తీసుకోవాలని జిల్లా సివిల్ సప్లై అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. స్పందించిన సివిల్ సప్లై అధికారులు స్థానిక తహసిల్దార్ షేక్ కరీం కు విషయాన్ని తెలిపి రైతులకు న్యాయం చేయాలని ఎట్టి పరిస్థితుల్లో రైతులకు ఎలాంటి నష్టం జరగకుండా చూడాలని ఆదేశించారు. తహసిల్దార్ షేక్ కరీం భాగ్యలక్ష్మి రైస్ మిల్లు చేరుకొని యాజమాని తో వివరాలను అడిగి తెలుసుకుని, రైతులకు న్యాయం చేయాలని తరుగు లేకుండా ధాన్యాన్ని సేకరించాలని ఆదేశించారు. అందుకు అంగీకరించిన రైస్ మిల్ యాజమాన్యం తరుగు లేకుండా ధాన్యాన్ని సేకరించింది. తరుగు లేకుండా ధాన్యం సేకరణకు రైస్ మిల్లు యాజమాన్యానికి ఒప్పించి నందుకు బాధిత రైతులు కొనుగోలు కేంద్ర నిర్వాహకులు, జిల్లా అదనపు కలెక్టర్ నగేష్, సివిల్ సప్లయ్ అధికారులు సురేష్ తో పాటు స్థానిక తహసీల్దార్ షేక్ కరీం, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ శ్రీధర్ లకు కృతజ్ఞతలు తెలిపారు.

## విత్తనాలు, ఎరువులు సిద్ధంగా ఉంచాలి

### మెదక్ మాజీ ఎమ్మెల్యే శశిధర్ రెడ్డి



**మెదక్ ప్రతినిధి, మే 27 (సిరి న్యూస్) :** ముంచుకొస్తున్నటువంటి వానాకాలంలో రైతులకు నాణ్యమైన విత్తనాలు సరఫరా చేయుడంతో పాటు రైతులకు సరిపడా ఎరువులు సరఫరా చేయాలని జిల్లా కలెక్టర్ శ్రద్ధ వహించాలని మాజీ ఎమ్మెల్యే శశిధర్ రెడ్డి డి మాండ్ చేశారు. జిల్లా రైతంగం ఎలాం టి ఇబ్బందులు పడకుండా వ్యవసాయ శాఖ అధికారులు, సీడ్ డెవలప్మెంట్ అధికారులు సకాలంలో సమన్వయం చేసుకొని రాబోయే వానా కాలంలో నాణ్యమైన విత్తనాలతో పాటు ఎరువులు సరఫరా చేయుటకై వెంటనే యుద్ధ ప్రాతిపదికగా అన్నిప్రభుత్వ, ప్రైవేటు దుకాణాల్లో సరిపడా నిల్వల ను అందుబాటులో ఉంచాలని కోరారు..




## గోహత్యను అరికట్టాలి

### బీజేవైఎం మెదక్ మండల అధ్యక్షులు మార్గం రాజు

**మెదక్ రూరల్, మే27 (సిరి న్యూస్) :** గోవుల అక్రమ రవాణాను అరికట్టాలని బీజేవైఎం మెదక్ మండల అధ్యక్షులు మార్గం రాజు అధ్వర్యంలో గోమాతలని కాపాడాలని,చెక్ పోస్ట్ లు కట్టుదిట్టాం చేయాలని మెదక్ రూరల్ ఎస్సె మురళీకి వినతి పత్రం అందజేశారు. ఈసందర్భంగా బీజేవైఎం మెదక్ అసెంబ్లీ కన్వీనర్ సాయి మాట్లాడుతూ... బక్రీద్ సందర్భంగా గోవధ చట్టం పకడ్బందీగా అమలు చేయాలని ఆయన కోరారు , ఆయన వెంట బీజేవైఎం నాయకులు తదితరులు ఉన్నారు.

## నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

### మెదక్ ట్రాన్స్ కో ఏడీఈ మోహన్బాబు

### సమ్మర్ యాక్షన్ ప్లాన్ నేపథ్యంలో విద్యుత్

**మెదక్ రూరల్, మే 27 (సిరి న్యూస్) :** మెదక్ మండల పరిధిలోని మంభోజిపల్లిలో ఉన్న ఎన్ఎస్ఎఫ్ విద్యుత్ సబ్ స్టేషన్‌ల పరిధిలో మరమ్మతులు. సమ్మర్ యాక్షన్ ప్లాన్ నేపథ్యంలో విద్యుత్తు వినియోగదారులకు నాణ్యమైన, ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా విద్యుత్తు సరఫరా చేసేందుకు ప్రభుత్వం సూచనల మేరకు మెదక్ మండల పరిధిలోని ర్యాలమడుగు, ఎన్ఎస్ఎఫ్ విద్యుత్తు సబ్స్టే షన్ల పరిధిలో మరమ్మతులు, ఇతర కరెంట్ పనులు, ట్రీ కటింగ్ తదితర పనులు చేయనున్న నేపథ్యంలో మెదక్ రెండు సబ్‌స్టేషన్ల పరిధిలోని గ్రామాలు, తండాల్లో బుధవారం ఉదయం 8 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు విద్యుత్తు సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందని మెదక్ ట్రాన్స్కో ఏడీఈ మోహన్బాబు, మెదక్ రూరల్ ఏఈ రాజ్ కుమార్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ మేరకు రెండు సబ్స్టే షన్ల పరిధిలోని గ్రామాలు, తండాల్లో విద్యుత్ సరఫరా ఉండదని ఏడీఈ, ఏఈలు పేర్కొన్నారు. ఈ విషయంలో ఆయా ప్రాంతాల ప్రజలు తమకు సహకరించాలని ఏడీఈ మోహన్బాబు, ఏఈ , రాజకుమార్ కోరారు.



# 31న సదస్సును విజయవంతం చేయాలి

- ముఖ్య అతిథులుగా విచ్చేయనున్న పద్మశ్రీ మందకృష్ణ మాదిగ
- పెద్దఎత్తున తరలివచ్చి విజయ వంతం చేయాలి
- ఎమ్మార్పీఎస్ మెదక్ జిల్లా అధ్యక్షులు చెట్లపల్లి యాదగిరి మాదిగ

**మెదక్ కలెక్టరేట్, 27 మే (సిరి న్యూస్) :** మహాజననేత, మాదిగల సూర్యుడు, అభినవ అంబేద్కర్ పద్మశ్రీ మందకృష్ణ మాదిగ విచ్చేయనున్నందున జిల్లాలోని ఎమ్మార్పీఎస్ అనుబంధ సామాజిక సంఘాల నాయకులు ఘన స్వాగతం పలకడానికి తరలి రావాలని ఎంఆర్పిఎస్ మెదక్ జిల్లా అధ్యక్షులు చెట్లపల్లి యాదగిరి మాదిగ, జిల్లా కార్య నిర్వహక అధ్యక్షులు అస్తగల్ల బాలరాజ్, సీనియర్ నాయకులు కొమ్ము శేఖులు లు పిలుపునిచ్చారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని ఐబి గెస్ట్ హౌస్ లో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... ఎమ్మార్పీఎస్ మాదిగ దండోరా పోరాట ఫలితంగా సాధించిన ఎస్సీ షెడ్యూల్ కులాల రిజర్వేషన్ల వర్గీకరణ ఫలాలు చిట్టచివరి ఉపకులాలైన సామాన్య ప్రజలకు అందేవిధంగా కార్యచరణ రూపొందించుకొని భవిష్యత్తులో రిజర్వేషన్లు మరింత పెంచుకోవాల్సిన అవసరం ఉందన్నారు. అదేవిధంగా ప్రైవేట్ రంగాల్లో కూడా రిజర్వేషన్లు యధావిధిగా అమలుపర్చాలన్నారు. అదేవిధంగా ఢిల్లీలో రాష్ట్రపతి చేతుల మీదగా పద్మశ్రీ అవార్డు మందకృష్ణ మాదిగ అందుకొని ఈ నెల 31వ తేదీన వరంగల్ కు విచ్చేయుచున్న సందర్భంగా భారీ ఎత్తున ఘనస్వాగతం పలకాలని.. గ్రామ గ్రామం నుండి ఎమ్మార్పీఎస్ అనుబంధ సామాజిక సంఘాల నాయకులు పెద్ద ఎత్తున తరలి రావాలని పిలుపునిస్తున్నామని, అట్టడుగు వర్గాలకు గౌరవప్రదమైన పద్మశ్రీ అవార్డు అని భావిస్తున్నామని తెలిపారు. ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి మహిళ అనుబంధ సంఘాల నాయకులు చొరవ తీసుకొని ఈ కార్యక్రమాన్ని మండల అధ్యక్షులు ముందుండి వారి వారి మండలాల నుండి అధిక సంఖ్యలో జన సమీకరణ చేసుకొని ఘన స్వాగతం పలకాలని తెలియజేస్తూ, జిల్లాలోని అన్ని మండల కేంద్రాల నుండి అధిక సంఖ్యలో పాల్గొనాలని విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో పాపన్నపేట్ మండల అధ్యక్షులు దండోల్ల సామెల్ మాదిగ, హవేలిఘనాపూర్ మండల అధ్యక్షులు మాది సంజీవులు మాదిగ, మెదక్ మండల అధ్యక్షులు చెవిటి గట్టయ్య మాదిగ, నిజాంపేట మండల అధ్యక్షులు కొమ్మాట అమర్ మాదిగ, కొమ్మాట రాజు తదితరులు పాల్గొన్నారు.



# మాజీ సర్పంచులు ముందస్తు అరెస్టు

**చిన్నశంకరంపేట, మే 27 (సిరి న్యూస్) :** పెండింగ్ బిల్లుల విషయమై రాష్ట్ర సర్పంచ్‌ల సంఘం ప్రజా భవన్ ముట్టడికి పిలుపునివ్వడంతో మండలంలోని పలు గ్రామాల మాజీ సర్పంచ్‌లను ముందస్తుగా అరెస్ట్ చేశారు.. మాజీ సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షుడు పూలపల్లి యాదగిరి యాదవ్ మాట్లాడుతూ... ప్రగతి భవన్ ముట్టడి నేపథ్యంలో పోలీసులు ఇలా ముందస్తు అరెస్టు చేయడాన్ని ఖండించారు.. పెండింగ్‌లో ఉన్న బిల్లులను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు.. మొత్తం విడుదల చేసిన తర్వాతనే స్థానిక సంస్థల ఎలక్షన్స్ నిర్వహించాలని లేదంటే ఆందోళనలు ధర్నాలు రాస్తారోకోలు ప్రజా భవన్ ముట్టడిలు చేస్తామని హెచ్చరించారు. మిర్జాపల్లి మాజీ సర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి అలాగే తాటికొండ స్వామి రాజ్ తోట రమేష్ ఉన్నారు.




# జూనియర్ లెక్చరర్ల పోస్టులకు దరఖాస్తుల ఆహ్వానం

## మెదక్ జిల్లా కోఆర్డినేటర్ స్వర్ణలత

**మెదక్ రూరల్, మే 27 (సిరి న్యూస్):** మెదక్, తూప్రాన్, రామయంపేట్, కొల్చారంలోని సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల, కళాశాల (బాలికలు)లో తెలుగు, హిందీ, ఆంగ్లం, పీఈటీ, పీడీ, పౌర, కామర్స్, భౌతిక, రసాయన, జువాలజీ, జీవశాస్త్రం, గణితం మహిళలకు మాత్రమేనని తదితర సబ్జెక్టుల్లో టీజీటీ, పీజీటీ, జూని యర్ లెక్చరర్ల పోస్టులు ఖాళీగా వున్నాయని ఉపాధ్యాయ, అధ్యాపకుల ఖాళీల్లో పార్టం ప్రాతిపదికన పని చేయుటకు దరఖాస్తులు చేసుకోవాలని జిల్లా కోఆర్డినేటర్ స్వర్ణ లత ఒక ప్రకటనలో తెలిపారు. అభ్యర్థులు సంబంధిత సబ్జెక్టుల్లో పోస్ట్ గ్రాడ్యుయేషన్తో పాటు బీఈడీ కలిగి ఉండి కనీసం ద్వితీయ శ్రేణిలో ఉత్తీ ర్ణులై ఉండా లని పేర్కొన్నారు. ఆసక్తి గల అభ్యర్థులు అన్ని ధ్రువీకరణ పత్రా లతో ఈ నెల 25 నుంచి 29వ తేదీ వరకు జిల్లా కేంద్రంలోని సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల, కళాశాలలో దరఖాస్తులు సమర్పించాలని జిల్లా ఆర్డినేటర్ స్వర్ణ లత ఒక్క ప్రకటనలో తెలిపారు. బాలికల పాఠశాల, కళాశాలకు మహిళా అభ్యర్థులు మాత్రమే అర్హులు, అభ్యర్థులను మెరిట్, డెమో ప్రాతిపదికన ఎంపిక చేస్తామని తెలి పారు. డెమోలు 31న ఉదయం 10గంటలకు నిర్వహిస్తామని సూచించారు.



# బగలాముఖి శక్తిపీఠం ఆలయంలో ప్రత్యేక పూజలు

- పబ్బ అంజయ్య రమాదేవి జ్ఞాపకార్థం
- భక్తులకు అన్నదానం

**శివంపేట్, మే 27 (సిరి న్యూస్) :** శివంపేట మండల కేంద్రంలో అత్యంత శక్తివంతమైన పీఠంలో ఒకటైన భగలాముఖి శక్తిపీఠం దేవాలయంలో అమావాస్య సందర్భంగా భగలాముఖి అమ్మవారి ఉపాసకులు శాస్త్రులవెంకటేశ్వర శర్మ బాగాలముఖి ట్రస్ట్ సభ్యుల సహకారంతో భగలాముఖి అమ్మవారికి అభిషేకం హెూమం, ప్రత్యేక పూజలు జరిగాయి. అమావాస్య కావడంతో ఉదయం నుండి భక్తులతో ప్రాంగణమంతా కిటకిటలాడింది. వచ్చిన భక్తులకు పబ్బా అంజయ్య రమాదేవి జ్ఞాపకార్థం వారి కుమారులు పబ్బ రమేష్ గుప్తా సరూప రాణిపుణ్య దంపతులు, మనుమడు పబ్బ మహేష్ గుప్త స్వాతి పుణ్య దంపతులు వచ్చిన భక్తులకు అన్నదానం ఏర్పాటు చేశారు. ఈకార్యక్రమంలో భగలాముఖిట్రస్ట్ సభ్యులు, స్థానిక మాజీసర్పంచ్ పత్రాలశ్రీనివాస్ గౌడ్, ఉప సర్పంచ్ రాజిపేట పద్మా వెంకటేశ్వర్, పబ్బ మహేష్ గుప్తా యువసేన సభ్యులు ముద్ద గల లక్ష్మి నరసయ్య, వంజరి కొండలు, ముదగల రాజు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రగతిభవన్ ముట్టడికి పిలుపు

- సర్పంచ్‌ల ముందస్తు అరెస్టు

**నార్సింగి, మే 27 (సిరి న్యూస్) :** పెండింగ్ బిల్లులు చెల్లించాలని ప్రగతి భవన్ ముట్టడికి సర్పంచ్‌ల సంఘం పిలుపు ఇవ్వడంతో మంగళవారం మండలంలోని గ్రామాల తాజా మాజీ సర్పంచ్‌లను ముందస్తుగా స్థానిక పోలీసులు అదుపులోకి తీసుకొన్నారు. అనంతరం సర్పంచులు మాట్లాడుతూ.. తాము పూర్తి చేసిన పనులకు సంబంధించి బకాయి నిధులు వెంటనే విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గత ప్రభుత్వంలో పూర్తిచేసిన పనులకు సంబంధించి నిధులు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో వచ్చి ఏడాదిన్నర దాటినా ఇంత వరకు బిల్లులు చెల్లించలేదని, తాము ఎలా జీవించాలని వాపోయారు. న్యాయబద్ధంగా ప్రభుత్వం తరపున తమకు రావాల్సిన బకాయిలను అడగడానికీ సర్పంచుల సంఘం పిలుపు మేరకు వెళుతుంటే తమను ముందస్తు అరెస్టు చేయడం ఎంత వరకు సమంజసం అని ప్రశ్నించారు.



# ప్రభుత్వ పథకాలు ప్రజల్లోకి తీసుకెళ్లాలి

- జిల్లా కలెక్టర్లతో సీఎం రేవంత్ రెడ్డి వీడియో కాన్ఫరెన్స్



**సంగారెడ్డి ప్రతినిధి, మే 27 (సిరి న్యూస్):** ప్రభుత్వ ప్రాధాన్యత కార్యక్రమాల అమలులో కలెక్టర్లు కీలక పాత్ర పోషించాలని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. మంగళవారం ఇందిరమ్మ ఇళ్లు, భూ భారతి, ధాన్యం కొనుగోలు, వ్యవసాయ శాఖ వంటి పలు అంశాలపై సీఎం రేవంత్ రెడ్డి, రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తం కుమార్ రెడ్డి, రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, రాష్ట్ర రెవెన్యూ హౌసింగ్ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె. రామకృష్ణారావు హైదరాబాద్ లోని ముఖ్యమంత్రి కార్యాలయం నుంచి అన్ని జిల్లా కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈకార్యక్రమంలో సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. గతం కంటే దాదాపు 22 లక్షల మెట్రిక్ టన్నులు అధికంగా ధాన్యాన్ని పౌరసరఫరాల శాఖ తక్కువ సమయంలో కొనుగోలు పూర్తిచేయడానికి ముఖ్యమంత్రి అభినందించారు. 90 శాతం పైగా రైతులు ధాన్యాన్ని విక్రయించి సంతోషంగా ఉన్నప్పటికీ తెలంగాణ రాష్ట్రానికి రుతు పవనాలు ముందుగా వచ్చిన కారణంగా కల్లాల వద్ద ధాన్యం తడిసిపోవడంతో కొంత మంది రైతులు ఇబ్బందుల్లో ఉన్నట్లు ప్రభుత్వం దృష్టికి వచ్చిందన్నారు. గతంలో ఎన్నడూ లేనివిధంగా ప్రజా ప్రభుత్వం ధాన్యం కొనుగోలు చేసిన ధాన్యానికి రైతులకు 48 గంటల్లో చెల్లింపులు పూర్తి చేశామని అన్నారు. 10 లక్షల 50 వేల మంది రైతుల దగ్గర్నుంచి 64 లక్షల మెట్రిక్ టన్నుల పైగా మద్దతు ధరకు ధాన్యం కొనుగోలు చేశామని, ప్రభుత్వం చేసిన మంచి పనిని చెప్పుకోవాల్సిన అవసరం ఉందని అన్నారు. అకాల వర్షాల కారణంగా నష్టపోయిన రైతులకు ఎకరానికి 10 వేల పరిహారం అందించేందుకు నివేదిక తయారు చేసి ప్రతిపాదనలు పంపాలని ముఖ్యమంత్రి తెలిపారు. విత్తనాల, ఎరువులు అక్రమ స్టాక్ ఉంటే కఠిన చర్యలు తీసుకోవాలని అన్నారు. నకిలి విత్తనాల అమ్మే వారి పై పీడీ యాక్ట్ నమోదు చేయాలని అన్నారు. భూ భారతి చట్టం ముందస్తుగా 4 పైలెట్ మండలాలను ఎంపిక చేసుకున్నామని, అనంతరం ప్రతి జిల్లాలో ఒక మండలానికి పైలట్ గా ఎంపిక చేసుకొని రెవెన్యూ సదస్సులు నిర్వహించామని, ప్రజల నుండి వచ్చిన భూ సమస్యల దరఖాస్తులను పరిష్కరించాలని సీఎం తెలిపారు. జిల్లా కలెక్టర్ లు పూర్తి స్థాయిలో ఇందిరమ్మ ఇండ్ల పథకం అమలు పర్యవేక్షించాలని అన్నారు. మండల స్థాయిలో ధరల నియంత్రణ కమిటీలను కలెక్టర్లు నియమించాలని, మేస్త్రీ చార్జీలు, నిర్మాణ పరికరాల ధరల నియంత్రణ ఉండాలని, అడ్డుగోడలు ధరలతో పేదలను మోసం చేయకుండా జాగ్రత్త వహించాలని అన్నారు. ఇందిరమ్మ ఇండ్ల కోసం లబ్దిదారులకు టోకెన్ జారీ చేసి ఉచితంగా ఇసుక సరఫరా చేయాలని అన్నారు. జిల్లా కలెక్టర్లు, ఇంచార్జి మంత్రులు మే 29,30 తేదీలలో క్షేత్రస్థాయిలో పర్యటించి వానాకాలం సాగు ఏర్పాట్లు, నకిలీ విత్తనాలు, ధాన్యం కొనుగోలు, ఇందిరమ్మ ఇండ్ల, భూ భారతి పై రిపోర్టు తయారు చేసి జూన్ 1 నాటికి సమర్పించాలని అన్నారు. జూన్ 2 రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలను జిల్లాలో ఘనంగా నిర్వహించాలని సీఎం ఆదేశించారు. ప్రధాన కార్యదర్శి కె రామకృష్ణారావు మాట్లాడుతూ, రుతుపవనాలు వస్తున్న నేపథ్యంలో పెండింగ్ ధాన్యం కొనుగోలు ప్రక్రియ వేగవంతంగా పూర్తి చేయాలని కలెక్టర్ లకు సీఎస్ సూచించారు. వానాకాలం పంట సాగు కోసం రైతులకు అవసరమైన ఎరువులు, విత్తనాలు అందుబాటులో పెట్టాలని, అకాల వర్షాల నుంచి రైతులను కాపాడేందుకు ముందస్తు సాగు ప్రోత్సహించాలని అన్నారు. జిల్లా నుండి వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు, అదనపు కలెక్టర్లు (స్థానిక సంస్థలు) చంద్రశేఖర్, (రెవెన్యూ) మాధురి, డి ఆర్ ఓ పద్మజ రాణి, జిల్లా వ్యవసాయ అధికారి శివప్రసాద్, డీఆర్డీఓ ప్రాజెక్ట్ డైరెక్టర్ జ్యోతి, పిడి హౌసింగ్ చలపతి రావు, జిల్లా పంచాయతీ శాఖ అధికారి సాయి బాబా, పౌర సరఫరాల శాఖ జిల్లా మేనేజర్ అంబాదాస్ రాజేశ్వర్, డిఎస్ఓ, ఆర్ డి ఓ లు రవీంధర్ రెడ్డి, రాం రెడ్డి, అశోక చక్రవర్తి, పాండు, తదితరులు పాల్గొన్నారు.



# రైతులకు తగిన పరిహారం ఇవ్వాలి

- సీపీఐ (ఎం) రాష్ట్ర కార్యదర్శి జాన్‌వెస్లీ




**సంగారెడ్డి ప్రతినిధి, మే 27 (సిరి న్యూస్):** ఎవడబ్బ జాగీరని పేదల భూముల్ని తక్కువ పరిహారమిచ్చే అప్పనంగా లాక్కుంటున్నారని, సీఎం రేవంత్‌రెడ్డికి ఉన్న భూముల్నిగానీ... మాజీ సీఎం కేసీఆర్ ఫామ్‌హౌస్ భూముల్నీగాని కేవలం రూ.15 లక్షలకే ఎకరం చొప్పున అమ్మగలరా..సీఎం రేవంత్‌రెడ్డి హెచ్చకరిక చేయదలిచామన్నారు. జహీరాబాద్ నిమ్జ్ రైతులకు 2013 చట్టం ప్రకారం మార్కెట్ ధరపై మూడిరతలు అదనంగా నష్టపరిహారం ఇవ్వడంతోపాటు ప్రతి ఎకరాలకు 120 గజాల ప్లాట్‌ను ఇవ్వాలని, లేని పక్షంలో పారిశ్రామిక వేత్తలనే కాదు స్వయంగా సీఎం రేవంత్‌రెడ్డి ఇచ్చినా నిమ్జ్ భూముల్లో అడుగుపెట్టనీయం, అని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి జాన్‌వెస్లీ హెచ్చరించారు. జహీరాబాద్ పరిధిలో నిమ్జ్ ప్రాజెక్టు పేరిట వేలాది ఎకరాల భూముల్ని కోల్పోయిన బాధితులకు చట్ట ప్రకారం పరిహారం, 120 గజాల ప్లాట్స్, వ్యవసాయ కూలీలు, వృత్తిదారులకు పునరావాసం కల్పించాలని కోరుతూ సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో మంగ్నళవారం కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ ధర్నా కార్యక్రమానికి ముందు స్థానిక పీఎస్ఆర్ గార్డెన్ నుండి వేలాది మందితో కలెక్టరేట్ వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి జాన్‌వెస్లీ ధర్నానుద్దేశించి మాట్లాడుతూ జహీరాబాద్ ప్రాంతంలో ఎకరం భూమి ధర రూ.50 లక్షలకు పైనే పలుకుతుందని, రాష్ట్ర ప్రభుత్వం మాత్రం నిమ్జ్ కోసం తీసుకుంటున్న భూములకు కేవలం ఎకరాలకు రూ.15 లక్షల పరిహారమే ఇస్తుందన్నారు. పేదల రైతుల భూముల్ని తక్కువ పరిహారంతోనే లాక్కోవడం దుర్మార్గమైన చర్య అన్నారు. ప్రజా పాలన జపం చేస్తున్న సీఎం రేవంత్‌రెడ్డి ఇటీవల జహీరాబాద్ ప్రాంతంలో పర్యటనకొచ్చి వేలాది ఎకరాల భూముల్ని కోల్పోతున్న రైతుల గ్నురించి కనీస ప్రస్తావన చేయకపోవడం దుర్మార్గమైన చర్య అన్నారు. పైగా ప్రజలు, రైతులు, ప్రజల కోసం పోరాడుతున్న సీపీఐ(ఎం) నాయకుల్ని అరెస్టు చేసి నిర్బంధించారని, ప్రజా పాలన అంటే ఇదేనా అని ప్రశ్నించారు. ఎర్ర జెండా పుట్టిందే పేదలు, శ్రామిక జనం కోసం అని, కూలీలు, రైతులు, కార్మికులు కోసం నికరంగా పోరాడుతుందన్నారు. రాష్ట్రం, దేశంలో పరిపాలన చేసిన బీజేపీ, కాంగ్రెస్, బీఆర్ఎస్ వంటి పార్టీలన్నీ ధన వంతులు, కార్పొరేట్లు, దోపిడీ శక్తుల కోసం పని చేయడం తప్ప పేదల గ్నురించి పని చేసిన చరిత్ర లేదన్నారు. 2013 భూ సేకరణ చట్టం ప్రకారం మార్కెట్ ధరపై మూడిరతల నష్టపరిహారం చెల్లించాలన్నారు. నిమ్జ్‌లో మాత్రమే రూ.15 లక్షలే ఇస్తున్నారని గ్నుర్తు చేశారు. జహీరాబాద్ ప్రాంతంలో ఎకరం ధర రూ.50 లక్షలున్నందున నిమ్జ్ కోసం సేకరిస్తున్న భూములకు ఎకరాలకు కోటిన్నర పరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. బాధిత రైతులకు ప్రతి ఎకరాలకు 120 గ్నజాల ప్లాట్ కూడా ఇవ్వాలన్నారు. రైతులతో పాటు భూముల్లేని వ్యవసాయ కూలీలు, వృత్తిదారులు సైతం ఉపాధిని కోల్పోతున్నందున వారందరికి కూడా పునరవాసం కల్పించాలని డిమాండ్ చేశారు. వీటిని పరిష్కరించకుండా భూముల్లోకి పారిశ్రామిక వేత్తలనే కాదు స్వయాన సీఎం రేవంత్‌రెడ్డి వచ్చినా అడుగ్నుపెట్టనీయమని హెచ్చరించారు. లగ్నచర్ల, ముచ్చర భూ సేకరణలో మూడిరతల పరిహారంతో పాటు అదనంగా ఎకరాలకు 120 గ్నజలా ప్లాట్స్ ఇస్తున్న ప్రభుత్వం నిమ్జ్ బాధితులకు మాత్రం ఎందుకు ఇవ్వడం లేదో చెప్పాలని ప్రశ్నించారు. అక్కడో న్యాయం ఇక్కడో న్యాయం అన్నట్లుగా ప్రభుత్వం వ్యవహరించడం అప్రజాస్వామికమన్నారు. జిల్లా కలెక్టర్ రైతులతో చర్చలు జరిపి న్యాయమైన పరిహారం ఇప్పించేందుకు ప్రభుత్వంలో మాట్లాడాల్సిన బాధ్యత ఉందన్నారు. న్యాయమైన పరిహారం కోసం ప్రజలంతా ఐక్యంగా పోరాడేందుకు సిద్ధంగా ఉండాలని పిలుపు నిచ్చారు. పోలీసులు లాఠీలు ఝలిపించినా కేసులు పెట్టి జైల్లో నిర్బంధించినా వెనకడుగేయకుండా పోరాడాల్సిన అవసరముందన్నారు. హక్కులు, అవకాశాలు అడుకుంటే వచ్చేవి కావని, పోరాడి సాధించుకోవాలన్నారు. సమాజంలో అందరికీ సమాన అవకాశాలు దక్కాల్సి ఉన్నప్పటికీ ఆస్తులు, భూములు, సంపద, విద్య, వైద్యం, సదుపాయాలు కొందరికి మాత్రమే దక్కాయని మెజార్జీ ప్రజలు పేదరికంంలోనే మగ్గాల్సి వస్తుందన్నారు. పేదలుగా ఉన్నందునే ఇప్పటికీ మెజార్టీ ప్రజలు ఇందిరమ్మ ఇళ్లు కోసం...రేషన్ బియ్యం, ఫించన్ల కోసం ఎదురుచూడాల్సిన దుస్థితి నెలకొందన్నారు. అనంతరం కలెక్టరేట్ ఎఓకు సమస్యలతో కూడిన వితనపత్రాన్ని అందజేశారు.

### – 2013 చట్టాన్ని అమలు చేయాలి: ఆర్. వెంకట్రాములు

భూములు కోల్పోయిన రైతులకు 2013 భూ సేకరణ చట్టం ప్రకారం నష్టపరిహారం, పునరావాసం కల్పించాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్.వెంకట్రాములు డిమాండ్ చేశారు. నిమ్జ్ భూ బాధితులకు అప్పటి కేసీఆర్, ప్రస్తుతం రేవంత్‌రెడ్డి ఇద్దరు కూడా న్యాయమైన పరిహారం ఇవ్వకుండా అన్యాయం చేసిన పరిస్థితి ఉందన్నారు. లగ్నచర్లలో ఇంటి స్థలాలివ్వడంతో నష్టపరిహారం ఇస్తున్న రేవంత్‌రెడ్డి జహీరాబాద్ నిమ్జ్ బాధితులకు ఎందుకు ఇవ్వడంలేదని ప్రశ్నించారు. త్వరలోనే సీఎం రేవంత్‌రెడ్డిని కలిసి నిమ్జ్ రైతుల సమస్యలను చర్చిస్తామని పేర్కొన్నారు. సీపీఐఎం జిల్లా కార్యదర్శి గొల్లపల్లి జయరాజు మాట్లాడుతూ నిమ్జ్ రైతులకు చట్టం ప్రకారం రావాల్సిన పునరవాసం, పరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. గ్నతంలో బీఆర్ఎస్ ప్రభుత్వం అన్యాయం చేసిందని ఎన్నికల్లో చెప్పిన కాంగ్రెస్ ఇప్పుడు అధికారంలోకి వచ్చాక అదే పద్దతిలో రైతులకు అన్యాయం చేస్తుందని విమర్శించారు. జహీరాబాద్ సీపీఎం ఏరియా కార్యదర్శి బి.రాంచంద్రం మాట్లాడుతూ ఎకరాకు 120 గ్నజాల ప్లాట్, మార్కెట్ ధరపై మూడిరతల పరిహారం, పునరావాసం వంటివి పూర్తిస్థాయిలో అమలు చేస్తే తప్ప ఎవ్వరినీ భూముల్లో అడుగ్నుపెట్టనిచ్చేది లేదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీపీఐఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కె.రాజయ్య, అతిమేల మానిక్, జి.సాయిలు, ఎం.నర్సింహులు, ఎం.యాదగిరి, మహిపాల్, నాగేశ్వర్‌రావు, విద్యాసాగ్నర్, కృష్ణ, కె.రాజయ్య, అశోక్, శ్రీనివాస్, పాల్గొన్నారు.



# కాంగ్రెస్‌కు ప్రజలు గుణపాఠం చెప్పాలి

- స్థానిక సంస్థల ఎన్నికల్లో చిత్తుచిత్తుగా ఓడించాలి
- పద్మశాలి మహిళలు ఆర్థికంగా ఎదగాలి
- సొంత డబ్బులు రూ. 5 లక్షలతో 50 కుట్టు మిషన్స్ ఇస్తున్నా..
- మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీష్ రావు

సిద్దిపేట, సిరి న్యూస్ : పద్మశాలీలు ఆర్థికంగా ఉన్నత స్థానంలో ఉండాలని మాజీ మంత్రి సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీశ్ రావు అన్నారు. సిద్దిపేటలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో సోమవారం సిద్దిపేట నియోజకవర్గ పద్మశాలీలకు 5లక్షల విలువ కలిగిన 50 కుట్టు మిషన్లు ఉచితంగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పద్మశాలీలు ఆర్థికంగా బలోపేతంగా ఉండాలని ఆకాంక్షించారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో పద్మశాలీలు, చేనేత కార్మికులకు రుణమాఫీ చేశామని తెలిపారు. జాకట్ మగ్గాలు, సిద్దిపేట గొల్లభామ చీరలకు అంతర్జాతీయ ఖ్యాతి తీసుకొచ్చామని చెప్పారు. నేత కార్మికులకు చేతినిండా పని కల్పించి ఆదుకున్న విషయాన్ని గుర్తు చేశారు. మాజీ మున్సిపల్ చైర్మన్ కడవేర్గు రాజనర్సు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం పట్ల ప్రజలు విసిగి పోయారని తెలిపారు. రాబోయే సర్పంచ్ ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికల్లో ప్రజలు కాంగ్రెస్ పార్టీకి కర్రు కాల్చి వాత పెట్టేందుకు సిద్ధంగా ఉన్నారని అన్నారు. పద్మశాలి సమాజం సిద్దిపేట జిల్లా అధ్యక్షుడు డాక్టర్ కస్తూరి సతీష్ మాట్లాడుతూ పద్మశాలి మహిళలు కుట్టు మిషన్ ద్వారా ఆర్థిక స్వాతంత్రం పొంది పిల్లలను ఉన్నత చదువులు చదివించాలని, ఆర్థికంగా బలోపేతం కావాలని ఆకాంక్షించారు.



# గ్రంథాలయానికి ఫ్యాన్లు విరాళం

- అందించిన బీఆర్ఎస్ ఖేడ్ మండల ఉపాధ్యక్షులు నర్సింలు యాదవ్



**నారాయణఖేడ్, మే 27 (సిరి న్యూస్) :** నారాయణఖేడ్ పట్టణంలో గల గ్రంథాలయానికి విద్యార్థుల కోరిక మేరకు నారాయణఖేడ్ మండల బీఆర్ఎస్ ఉపాధ్యక్షులు నర్సింలు యాదవ్, వారికి ఫ్యాన్లను అందించి దాతృత్వాన్ని చాటుకున్నారు.. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ.. యువత గ్రంథాలయాన్ని వినియోగించుకొని ప్రభుత్వ ఉద్యోగాలు సంపాదించాలని నారాయణఖేడ్ నియోజకవర్గనికి మంచిపేరు తేవాలని తమ వంతు సహాయ సహకారాలు అందిస్తామని తెలియజేశారు. అనంతరం వారిని విద్యార్థులు, గ్రంథాలయ యాజమాన్యం ఘనంగా సన్మానించింది.. వారితో పాటుగా ఈకార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ రాథోడ్ లక్ష్మీబాయి రవీందర్ నాయక్, బీఆర్ఎస్ నియోజకవర్గ అధ్యక్షుడు తుర్కపల్లి అంజాగౌడ్, సత్యగమ మాజీ సర్పంచ్ వెంకన్న, గంగాపూర్ పీఏసీఎస్ సొసైటీ చైర్మన్ నర్సింహ రెడ్డి, బీఆర్ఎస్ మండల యువత అధ్యక్షులు మచందేర్ ముదిరాజ్, నర్సింలు, సాయగౌడ్, లక్ష్మణ్ నాయక్ తదితరులు పాల్గొన్నారు..

పటాన్‌చెరు డీఎస్పీగా బాధ్యతలు స్వీకరించిన డీఎస్పీ ప్రభాకర్‌ని బీఆర్ఎస్ నాయకుడు మాదిరి ప్రిథ్వీరాజ్ మర్యాదపూర్వకంగా కలసి శుభాకాంక్షలు తెలిపారు. ఈసందర్భంగా ప్రిథ్వీరాజ్ పటాన్‌చెరు నియోజకవర్గంలోని శాంతిభద్రతల పరిరక్షణలో డీఎస్పీ ప్రభాకర్ సేవలు మరింత విశిష్టంగా కొనసాగాలని ఆకాంక్షించారు. డీఎస్పీ ప్రభాకర్ కి పుష్పగుచ్ఛం అందజేసి, ప్రజాసేవ, శాంతి భద్రతలో ఆయనకు పూర్తి సహకారంతో ముందుకు నడిపేందుకు తమ పూర్తి మద్దతు ఉంటుందని తెలిపారు. సంగారెడ్డి ప్రతినిధి, (సిరి న్యూస్)




# ఆలయం, ఆశ్రమంలో ఎమ్మెల్యే పూజలు

- శ్రీ కేతకి సంగమేశ్వర ఆలయంలో, బర్దిపూర్ శ్రీ దత్తగిరి మహారాజ్ ఆశ్రమంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన
- ఖేడ్, ఎమ్మెల్యే పి సంజీవరెడ్డి

**నారాయణఖేడ్, మే 27 (సిరి న్యూస్)** :నారాయణఖేడ్ జహీరాబాద్ నియోజకవర్గం ఝురసంఘం మండల కేంద్రం శ్రీ కేతకి సంగమేశ్వర స్వామికి ఖేడ్, ఎమ్మెల్యే డా, పి సంజీవరెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు.. అనంతరం బర్దిపూర్ గ్రామంలో ప్రసిద్ధి చెందిన దత్తగిరి మహారాజ్ ఆశ్రమంలో శ్రీ దత్తాత్రేయ స్వామి వారికి ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించి స్వామివారి ఆశీస్సులు తీసుకున్నారు.. అనంతరం ఎమ్మెల్యేని శ్రీ దత్తగిరి మహారాజ్ డాక్టర్ సిద్దేశ్వరానంద మహారాజు ఎమ్మెల్యే కి శాలువాతో సన్మానించి ఆశీర్వదించడం జరిగింది. ఈకార్యక్రమంలో విజేందర్ రెడ్డి, రాజు పాటిల్, భక్తులు పెద్దఎత్తున పాల్గొన్నారు.



# నూతన ఆలయంలో విగ్రహ ప్రతిష్ట కరపత్రం విడుదల



**గుమ్మడిదల రూరల్, మే 27 (సిరి న్యూస్) :** గుమ్మడిదల పురపాలక సంఘం పరిధిలోని బొంతపల్లి గ్రామంలో నూతనంగా నిర్మాణం చేపట్టిన ఎల్లమ్మ పోచమ్మ చిత్తారమ్మ నాగదేవతల విగ్రహ ప్రతిష్ట కార్యక్రమాల కరపత్రాన్ని గ్రామ దేవాలయ కమిటీ ఆధ్వర్యంలో మంగళవారం విడుదల చేశారు. ఈసందర్భంగా గ్రామ దేవాలయ కమిటీ అధ్యక్షులు కావలి శంకర్ మాట్లాడుతూ... 31న (శనివారం) ఉదయం 8గంటల నుండి గణపతి పూజ, పుణ్య వచనము, పంచగవ్య ప్రాసన, రుత్విక్ వరణము, అఖండ దీపారాధన, అగ్ని ప్రతిష్ట మండపారాధన గణపతి హోమము విగ్రహాల ఊరేగింపు సాయంకాలం ప్రదోష పూజ జలాధివాసం, తీర్థప్రసాదాల వితరణము. జూన్ 1న (ఆదివారం) ఉదయం 8గంటలకు ఆవాహిత దేవత పూజమహాస్నాపనము అభిషేకము సాయంకాలం ప్రదోష పూజ దాన్యాధివాసం ఫలాదివాసం పుష్పాదివాసం షయాదివాసం, ఆదివాసాల తదుపరి తీర్థప్రసాదాల వితరణ జూన్ 2 సోమవారం రోజున ఉదయం ఎనిమిది గంటలకు అవాహిత దేవత మూలమంత్ర భవనము ఘర్త సంస్కారము యంత్ర ప్రతిష్ట తదుపరి మూర్తి స్థాపన శిఖర ప్రతిష్ట బలిపూర్ణహుతి కలశాద్వాసనము మహదాశిర్వచనము తదుపరి తీర్థ ప్రసాదాల వితరణ మరియు అన్నదాన కార్యక్రమం జరుపబడునని తెలిపారు. ఈ కార్యక్రమంలో బొంతపల్లి వీరభద్ర స్వామి ఆలయ కమిటీ మాజీ చైర్మన్ ఆలేటి శ్రీనివాస్ రెడ్డి, విజయభాస్కర్ రెడ్డి, పొన్నబోయిన లక్ష్మీనారాయణ, సుంకరి శంకర్, శ్రీ చూర్ణం, చక్రపాణి, ఎండి ఆజాం, గవ్వల అనిల్, ముద్దంగుల గోపాల్, బిక్షపతి రెడ్డి, ఉప్పరి వీరస్వామి, తలారి రాజు, చాకలి రాములు, గారెల మల్లేష్, అమ్మగారి శేఖర్, శిల్పావధాని నందన్ తదితరులు పాల్గొన్నారు

# కేతకీలో నారాయణఖేడ్ ఎమ్మెల్యే పూజలు



**ఝరాసంగం, మే 27 (సిరి న్యూస్) :** ప్రముఖ శైవక్షేత్రమైన శ్రీ కేతకీ సంగమేశ్వర స్వామి ఆలయంలో మంగళవారం అమావాస్యని పురస్కరించుకొని నారాయణఖేడ్ ఎమ్మెల్యే సంజీవరెడ్డి పూజలు చేశారు. ఆలయంలోని శివలింగానికి అభిషేకం నిర్వహించి స్వామివారికి ప్రత్యేక పూజలు చేసి మొక్కలు తీర్చుకున్నారు. ఆలయ ఈఓ శివరుద్రప్ప,ఆలయ అర్చకులు శాలువా పూలమాలతో సన్మానించి తీర్థప్రసాదాలు అందజేశారు. కేతకి ఆలయ పాలకమండలి సభ్యులు తదితరులు పాల్గొన్నారు

# రాయితీపై పచ్చ రొట్ట విత్తనాలు



**ఝరాసంగం, మే 27 (సిరి న్యూస్):** మండల కేంద్రంలోని ఆగ్రోస్ రైతు సేవా కేంద్రంలో సహాయ వ్యవసాయ సంచాలకులు బిక్షపతి సమక్షంలో మంగళవారం రైతులకు పచ్చిరొట్ట విత్తనాలు, జీలుగులు పంపిణీ చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల పరిధిలోని ఆగ్రోస్ రైతు సేవా కేంద్రంలో 250 బస్తాలు ఏడాకులపల్లి సొసైటీలో 150 బస్తాలు అందుబాటులో ఉన్నాయన్నారు.ఈ సంధర్భంగా మాట్లాడుతూ జనుము జీలుగ విత్తనాలు విత్తుకొని 45 రోజుల తర్వాత నేలలో కలియదున్నుకోవడం వల్ల నేలలో నత్రజని స్థిరీకరించుకొని సేంద్రీయ కర్బనం పంటలకు ఉపయోగ పడుతుందని తెలిపారు.40 కిలోల జనుము విత్తనం రెండున్నర ఎకరాలకు సరిపోతుందని రైతులు ఈ విషయాన్ని గమనించాలని కోరారు. 40 కిలోల విత్తనం ధర 5020 రూపాయలు కాగా రైతులు 2510 రూపాయలు చెల్లించి తీసుకోవాలని తెలిపారు. రైతులు తమ యొక్క పట్ట పాస్ బుక్, ఆధార్ కార్డు తీసుకొని సంబధిత వ్యవసాయ అధికారిని సంప్రదించి తీసుకోగలరు అని కోరారు. వ్యవసాయశాఖ ఎడిఎ బిక్షపతి, వ్యవసాయ అధికారులు వినోద్ కుమార్, విస్తరణ అధికారులు సుకుమార్, జ్ఞానం, చరణ్ రైతులు పాల్గొన్నారు.

# అమావాస్యతో.. కేతకిలో భక్తుల సందడి



**ఝరాసంగం, మే 27 (సిరి న్యూస్) :** దక్షిణ కాశిగా ప్రసిద్ధి చెందిన శ్రీ కేతకీ సంగమేశ్వర స్వామి దేవాలయంలో మంగళవారం అమావాస్యను పురస్కరించుకొని తెలుగు రాష్ట్రాలతోపాటు కర్ణాటక, మహారాష్ట్రలకు చెందిన భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చారు. ముందుగా అమృత గుండంలో స్నానాలు ఆచరించి గర్భగుడిలోని పార్వతి సమేత సంగమేశ్వర స్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఆలయ కార్యనిర్వహణ అధికారి శివ రుద్రప్ప, ఆలయ చైర్మన్ చంద్రశేఖర్ ఏర్పాట్లు చేశారు. ఆలయ ఆవరణలోని అన్నదాత సత్రంలో భక్తులకు అన్న ప్రసాదం వితరణ చేశారు.

# వైభవంగా శనిజయంతోత్సవాలు

- హాజరైన ప్రభుత్వ సలహాదారుకే. కేశవరావు



**ఝరాసంగం, మే 27 (సిరి న్యూస్) :** మండల పరిధిలోని బర్దిపూర్ గ్రామంలోని ఆధ్యాత్మిక కేంద్రంగా విరసిల్లుతున్న దత్తగిరి మహారాజ్ ఆశ్రమంలో మంగళవారం శనైశ్వర స్వామి జయంతి ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. శనైశ్వర స్వామి జయంతిని పురస్కరించుకొని వేడుకలకు హాజరైన రాష్ట్ర ప్రభుత్వ సలహాదారుడు కే. కేశవరావు,జహీరాబాద్ సివిల్ కోర్ట్ జడ్జి గంటా కవిత, నారాయణఖేడ్ ఎమ్మెల్యే సంజీవరెడ్డి,మాజీ కార్పొరేషన్ చైర్మన్ మఠం భిక్షపతి స్వామి, నరోత్తం, వేరువేరుగా వచ్చి స్వామివారిని దర్శించుకుని తైలాభిషేకం, మహా మంగళహారతి నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారు. వారికి ఆశ్రమ పీఠాధిపతులు వైరాగ్య శిఖామణి అవధూత గిరి మహారాజ్, మహంత్ సిద్దేశ్వరానందగిరి మహారాజ్ తీర్థ ప్రసాదాలు అందజేసి సన్మానించారు.



# నేడు రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు

- అన్నదాతలకు అవగాహన సదస్సు



**గుమ్మడిదల, మే 27 (సిరి న్యూస్) :** మండల కేంద్రమైన గుమ్మడిదలలో బుధవారం రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినట్లు మండల వ్యవసాయ శాఖ అధికారి శ్రీనివాసరావు వ్యవసాయ విస్తీర్ణ అధికారి నిఖిత తెలిపారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ... గుమ్మడిదలలోని రైతు వేదిక వద్ద ఖరీఫ్ సీజన్ కు గాను అన్నదాతలకు అవగాహన సదస్సు కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయ శాస్త్రవేత్తలు వ్యవసాయ సాగుపై తగు సూచనలు, సలహాలు ఇవ్వడం జరుగుతున్నందున గ్రామంలోని రైతులందరూ విధిగా హాజరై తమ సందేహాలను తీర్చుకోవాల్సిందిగా కోరినారు.

# సదాశివపేటలో తిరంగా ర్యాలీ



- 50 మీటర్ల జాతీయ జెండాతో దేశభక్తి నినాదాలతో దేశభక్తి చాటుతూ



**సదాశివపేట, మే 27 (సిరి న్యూస్):** ఆపరేషన్ సింధూర్ ను విజయవంతం చేసిన భారత సైన్యానికి మద్దతుగా విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో మంగళవారం సదాశివపేట పట్టణంలో 50 మీటర్ల జాతీయ జెండాతో దేశభక్తి నినాదాలతో దేశభక్తి చాటుతూ తిరంగా ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వివిధ రాజకీయ పార్టీల నాయకులు ఎమ్మెల్సీ అంజిరెడ్డి, సీడీసీ చైర్మన్ రామ్ రెడ్డి, బిఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు చింత సాయినాథ్, బిజెపి జిల్లా అధ్యక్షురాలు గోదావరి అంజిరెడ్డి, పట్టణంలోని వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు, పట్టణ పుర ప్రముఖులు, యువకులు మహిళలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ అంజిరెడ్డి మాట్లాడుతూ భారత సైనికుల ధైర్యం, భారతదేశ బలాన్ని ప్రపంచానికి చాటుతుందని ప్రశ్నించారు. భారత దేశం ఎప్పుడు ఉగ్రవాదానికి వ్యతిరేకంగా ఏకమై నిలుస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో విశ్వహిందూ పరిషత్ అధ్యక్షుడు పవన్ గౌడ్, బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఓదెల మాణిక్ రావు, బిజెపి రాష్ట్ర నాయకులు రాజేశ్వరరావు దేశ్ పాండే, కోవూరి సంగమేశ్వర్, తోట చంద్రశేఖర్, శ్రీశైలం యాదవ్, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు మునిపల్లి సత్యనారాయణ, మండల అధ్యక్షుడు చాట్ల సిద్ధన్న, మాజీ కౌన్సిలర్లు గుండు రవి, పొట్లూరి నాగరాజు గౌడ్, శంకర్ గౌడ్, రిటైర్డ్ సైనికులు, పట్టణ వ్యాపార సంఘాల నాయకులు,యువకులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ బడుల్లోనే నాణ్యమైన విద్య

- టీఎస్‌యూటీఎఫ్



**నారాయణఖేడ్, మే 27 (సిరి న్యూస్) :** నారాయణఖేడ్ మండల వనరుల కేంద్రం నుండి టీఎస్‌యూటీఎఫ్ ప్రచార రతాన్ని నారాయణఖేడ్, మానూర్, నగల్గిద్ద మండలల విద్యాధికారులు విశ్వనాథ్, రాజశేఖర్, మన్మధ కిషోర్ ప్రారంభించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ... టీఎస్‌యూటీఎఫ్ సంఘం ఉపాధ్యాయ హక్కుల కోసమే కాకుండా సామాజిక సేవ దృక్పథంతో నమోదు జాతలను నిర్వహించడం జరుగుతోందన్నారు. సంఘాలకు అతీతంగా ప్రభుత్వ పాఠశాలల్లో విద్య బలోపేతానికి ఐక్యంగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. విద్య శాఖ తరపున పూర్తి సహకారం అందిస్తామని వారన్నారు. టీఎస్‌యూటీఎఫ్ జిల్లా అధ్యక్షు లు కంబపురం అశోక్ మాట్లాడుతూ... ప్రభుత్వ పాఠశాలల్లో ఆంగ్ల మాధ్యమంలో విద్యా బోధన, ఉచిత పాఠ్యపుస్తకాలు, నోట్ బుక్స్ రెండు జతల ఏకరూప దుస్తులు, మధ్యాహ్న భోజనం, రాగి జావ, విశాలమైన తరగతి గదులు కంప్యూటర్ శిక్షణ, చుట్టూ ప్రహరీ గోడలు ఆడేందుకు మంచి ప్లే గ్రౌండ్ రోడ్డుకు దూరంగా పచ్చని చెట్లతో ప్రశాంత వాతావరణంలో బడులు ఉంటాయని.. విద్యార్థులకు ఉచిత ఆరోగ్య పరీక్షలు అత్యున్నత మంచి డిగ్రీ శిక్షణ పొందిన ఉపాధ్యాయులు ఉంటారని, పిల్లల భవిష్యత్తు కోసం నాణ్యమైన విద్యను అందించాలనే తల్లిదండ్రుల ఆకాంక్షను ప్రైవేటు విద్య సంస్థలు వ్యాపార దృక్పథంతో సొమ్ము చేసుకుంటున్నాయని చదువుల నాణ్యతలో ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల మధ్య పెద్దగా వ్యత్యాసం లేదని పలు సర్వేలు చెబుతున్న యన్నారు. తల్లితండ్రుల సంపాదనలో సగానికి పైగా పిల్లల చదువుల కోసమే ఖర్చు పెట్టాల్సిన దుస్థితి ఏర్పడిందనీ. ప్రభుత్వ బడి మూతపడితే ఆ గ్రామానికె నష్టమని మన ఊరు-మనబడి, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల ద్వారా మౌలిక వసతుల కల్పనకు కృషి జరుగుతోందాని ప్రాథమిక పాఠశాలల్లో పూర్వ ప్రాథమిక తరగతులను ప్రారంభించటానికి ప్రభుత్వం సన్నాహాలు చేస్తోందన్నారు. జిల్లా కార్యదర్శులు మడుపతి నరేష్, ఏషప్ప,నర్సయ్య, హరిసింగ్ మండల ప్రధాన బాధ్యులు యేసుదాస్ శ్రీరామ్ నాయక్, రాములు, రవీందర్, దేవిసింగ్,విఠల్, నర్సింలు, నాయకులు దత్తూరామ్, కాశిరాం, నెహ్రూ,రాజ్ కుమార్ , అయాజ్ అలి, సంగయ్యా, గంగమోహన్, లక్ష్మణ్ పాల్గొన్నారు.

# ఐపీఎల్ బెట్టింగ్ ముఠా అరెస్ట్

- కార్లు, స్మార్ట్ టీవీ, ల్యాప్ టాప్ సెల్ ఫోన్లు, నగదు స్వాధీనం

**హత్నూర, మే 27 (సిరి న్యూస్) :** టాస్క్ ఫోర్స్ అధికారులు ఫామ్ హౌస్ పై దాడులు నిర్వహించి ఐపీఎల్ క్రికెట్ బెట్టింగ్ ముఠా 9 మందిని అరెస్ట్ చేశారు. స్థానిక పోలీసులు మంగళవారం తెలిపిన వివరాల ప్రకారం.. సంగారెడ్డి జిల్లా హత్నూర మండలం దౌల్తాబాద్ గ్రామ సమీపంలో మల్కాపూర్ శివారులో ఉన్న వీఎస్ఆర్ ఫామ్ హౌస్‌లో ఐపీఎల్ బెట్టింగ్ ఆన్‌లైన్‌లో డబ్బులు పెట్టి ఆడుతున్నరని సమాచారం మేరకు వెంటనే స్థానిక ఎస్ఐ శ్రీధర్ రెడ్డి పోలీస్ సిబ్బందితో కలిసి వెళ్లి చూడగా అట్టి ఫామ్ హౌస్ లో 9 మంది ఐపీఎల్ మ్యాచ్ చూస్తున్నారు. పోలీస్ సిబ్బందిని చూడగా తప్పించుకోవడానికి ప్రయత్నించారు. వారందరినీ పట్టుకొని విచారించగా జరిగే మ్యాచ్ పంజాబ్ & ముంబాయి పై డబ్బులు పెట్టి ఆన్లైన్లో లింక్ పై ఆడుతున్నామని వివరించగా, 9 మందిని అదుపులోకి తీసుకున్నారు. వారి వద్ద ఉన్న కార్ల వివరాలు, సెల్ ఫోన్ లు, స్మార్ట్ టీవీ, ల్యాప్ టాప్, నగదు 5590 రూ డబ్బులను స్వాధీనం చేసుకున్నారు. ఆడుతున్న వారి వివరాలు తుమ్మలపల్లి సంగమేశ్వర్ తండ్రి బాలయ్య 45, మియాపూర్. మస్పల్ రాజు తండ్రి ఆరుముగం 34 జే ఎన్ టియు (హైదరాబాద్), రేగోడు మణికంఠ తండ్రి భాస్కర్ 24, పిట్లం. ఎర్ర భాస్కర్ తండ్రి శ్రీహరి 38 పటేల్ గూడా అమీన్పూర్. మద్దూరి దుర్గయ్య తండ్రి మల్లయ్య 48 కాసాల. వాగుగడ్డ శ్రీనివాస్ రెడ్డి, రుక్మ రెడ్డి 45 దౌల్తాబాద్ . చిన్న కృష్ణ గౌడ్ తండ్రి అడివయ్య, 46 గడి పెద్దాపూర్. పెడి శ్రీనివాస్ తండ్రి లక్ష్మీపతి 45, నర్సాపూర్ . మద్దూరి దుర్గయ్య తండ్రి మల్లయ్య 48 కాసాల. హసారి శ్రీనివాస్ తండ్రి కృష్ణ ప్రకాష్ 35 దౌల్తాబాద్ వీరందరినీ అదుపులోకి తీసుకొని కేసు నమోదు చేస్తున్నామని ఎస్ ఐ శ్రీదర్ రెడ్డి తెలిపారు.

# కాలుష్య నిర్మూలనకు మొక్కలు పెంచాలి

- మొక్కలు నాటిన డీసీహెచ్ఎస్ డా, సంగారెడ్డి




**నారాయణఖేడ్, మే 27 (సిరి న్యూస్) :** నారాయణఖేడ్ నియోజకవర్గం నాగలిగిద్ద మండల్ కరస్ గుత్తి గ్రామంలో కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌లో స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమంలో భాగంగా డీసీహెచ్ఎస్ సంగారెడ్డి మొక్కలు నాటి ఆస్పత్రి ఆవరణ శానిటేషన్ కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం ఆహ్లాదకరమైన వాతావరణం కోసం, ఆసుపత్రికి వచ్చే రోగులకు జబ్బులు త్వరగా నయం కావాలని కాలుష్య నిర్మూలన కోసం మొక్కలు పెంచడం తప్పనిసరి అని, వాటిని పెంచడంలో తగిన జాగ్రత్తలు పాటించాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఆసుపత్రి సిబ్బందికి సూచించారు. డిసిహెచ్ఎస్ డా. సంగారెడ్డి, ఆసుపత్రి సూపరింటెండెంట్ డా. అనురాధ, లయన్స్ బాధ్యులు రాజ్ కుమార్, నరసింహారెడ్డి, ముదస్సీర్, నర్సింగ్ఆఫీసర్స్ జోష్ణ, అనిత, శ్రీనివాస్ రెడ్డి, కరణ్, సూపర్వైజర్ గురుస్వామి ఆస్పత్రి సిబ్బంది పాల్గొన్నారు.

# జోగినాథ స్వామి ఆలయంలో భక్తుల సందడి



**అందోల్, మే 27 (సిరి న్యూస్) :** ప్రసిద్ధి చెందిన జోగిపేట శ్రీ జోగినాథ ఆలయం ఈరోజు అమావాస్య సందర్భంగా, గిరి ప్రదర్శన, దుర్గా హోమం, ఐతు న్నందున భక్తులు అధిక సంఖ్యలో జోగినాథ స్వామి ఆలయనికి తరలివచ్చారు. స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి భక్తులు మొక్కు తీర్చుకున్నారు.

# భక్తిశ్రద్ధలతో కేతికి మల్లికార్జున స్వామి జాతర



- ఐక్యత సంప్రదాయాల పరిరక్షణ ఉత్సవాలు దోహదపడతాయి
- పటాన్ చెరువు కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్, బీఆర్ఎస్ యువ నాయకుడు ఐలాపూర్ మాణిక్ యాదవ్



**గుమ్మడిదల, మే 27 (సిరి న్యూస్)** :జిన్నారం మండల పరిధిలోని అందూరు గ్రామంలో కేతికి మల్లికార్జున స్వామి జాతరను గ్రామస్తులు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ ఉత్సవాలకు పటాన్ చెరువు కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్ తో పాటు బీఆర్ఎస్ యువ నాయకుడు ఐలాపూర్ మాణిక్ యాదవ్ హాజరై స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహించారు. ఆలయ నిర్వాహకులు పూజలు చేయించారు. ఈసందర్భంగా ఐలాపూర్ మాణిక్య యాదవ్ మాట్లాడుతూ... ప్రజల ఐక్యత సంప్రదాయాల పరిరక్షణకు ఇలాంటి జాతరలు ఎంతో దోహదపడతాయని అన్నారు. ఈ సందర్భంగా యాదవ సంఘం సభ్యులు గ్రామంలో ఏర్పాటు చేసిన ఉత్సవాలు సంతోషకరమన్నారు. గ్రామాలలో ఇలాంటి ఉత్సవాల వద్ద పండుగ వాతావరణం ఏర్పడుతుందన్నారు. ఆయన వెంట సత్యనారాయణ, శివశంకర్, అజ్మత్, మహేష్, సతీష్ పాల్గొన్నారు.

# వీరభద్ర స్వామి ఆలయంలో రుద్రహోమం



**గుమ్మడిదల, మే 27 (సిరి న్యూస్)** : శ్రీ భద్రకాళి సహిత వీరభద్ర స్వామి ఆలయంలో రుద్ర హోమం, పూర్ణాహుతి కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. ఆలయంలో ప్రతి అమావాస్య రోజు నాడు రుద్ర హోమం కార్యక్రమాన్ని భక్తుల చేత నిర్వహించడం జరుగుతుందని ఆలయ కమిటీ చైర్మన్ మద్ది ప్రతాప్ రెడ్డి తెలిపారు. అందులో భాగంగానే మంగళవారం రోజు అమావాస్య కావడంతో ఆలయంలో రుద్ర హోమంతో పాటు పూర్ణాహుతి కార్యక్రమాన్ని ఆలయ అర్చకుల చేత నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భక్తులు, ఆలయ పర్యవేక్షకులు సోమయ్య తదితరులు పాల్గొన్నారు.

# తీర్థయాత్రలకు వెళ్ళే వారికోసం ప్రత్యేక రైళ్ళు

- ఐఆర్‌సీటీసీ టూరిజం జాయింట్ జనరల్ మేనేజర్ డీఎస్ జీపీ కిషోర్, యాత్రకి

**సంగారెడ్డి ప్రతినిధి, మే 27 (సిరి న్యూస్)** :తీర్థ యాత్రలకు వెళ్ళే వారికోసం రైల్వే శాఖ ప్రత్యేక రైళ్లను అందుబాటులోకి తీసుకొచ్చింది. తెలుగు రాష్ట్రాల ప్రజల కోసం జూన్ 14నుండి జూలై 13వరకు రెండు ప్యాకేజీలుగా ప్రత్యేక రైళ్లను హైదరాబాద్ నుండి ప్రారంభిస్తున్నట్లు ఐఆర్‌సీటీసీ టూరిజం జాయింట్ జనరల్ మేనేజర్ డీఎస్ జీపీ కిషోర్, యాత్రకి సంబంధించిన వివరాలు వెల్లడించారు. ప్యాకేజీ 1: (గంగా రామాయణ పుణ్య క్షేత్ర యాత్రఎస్ సి జడ్ బి జి 44):ఈ యాత్రలో (కాశీ)వారణాసి, అయోధ్య, నైమిశారణ్య, ప్రయాగరాజ్, శృంగవర్పూర్ ప్రాంతాలు దర్శించవచ్చు. ఈ యాత్ర జూన్ 14 వ తేదీన ప్రారంభమై 22 వ తేదీ వరకు ఉంట్టుంది. దీనికి ఒక్కొకరికి సాధారణ టికెట్టు ధర 16200, 3 ఏసీ ధర 26500, 2 ఏసీ ధర 35000 ఉంటుంది. ఈ యాత్ర సికింద్రాబాద్ ,భువనగిరి, జనగాం, కాజీపేట, వరంగల్, మహబూబాద్, డోర్నకల్, ఖమ్మం, మధిర, విజయవాడ, ఏలూరు రాజమండ్రి, సామర్లకోట, తుని, దువ్వాడ, పెందుర్తి, విజయనగరం, పలాస,బరంపూర్, భువనేశ్వర్ మీదుగా వెళ్తుంది. ప్యాకేజీ 2: (ఐదు జ్యోతిర్లింగ యాత్ర - ఎస్ సి జడ్ బి జి 43): ఉజ్జయిని (మహాకాళేశ్వర్ - ఓంకారేశ్వర్) - త్రయంబకేశ్వర్ -భీమశంకర్ - ఘృష్ణేశ్వర్), ఈ యాత్రలో మహాకాళేశ్వర్ , ఓంకారేశ్వర్ , త్రయంబకేశ్వర్, భీంశంకర్, ఘృష్ణేశ్వర్, ఎల్లోరా, మోవ్, నాగ్పూర్ ప్రాంతాలు సందర్శించవచ్చు. ఈ యాత్ర జూలై 05 వ తేదీన ప్రారంభమై 13 వ తేదీ వరకు ఉంట్టుంది. దీనికి ఒక్కొకరికి సాధారణ టికెట్టు ధర 14700, 3 ఏసీ ధర 22900, 2 ఏసీ ధర 29900 ఉంటుంది. ఈ యాత్ర సికింద్రాబాద్ కామారెడ్డి నిజామాబాద్ ధర్మాబాద్ నాందేడ్ ముద్ఖేడ్, పూర్ణ మీదుగా వెళ్తుంది. సౌకర్యాలు: రైలు, బస్సు, హోటల్, అన్ని భోజనాలు (ఉదయం అల్పాహారం,భోజనం మరియు రాత్రి భోజనం), వాటర్ బాటిల్ మరియు టూర్ ఎస్కాట్ సేవలతో సందర్శనా స్థలాలు, (అదనపు ఖర్చు లేదు), ప్రయాణ బీమా, ఇన్సూరెన్స్ అలాగే రైల్వే స్టేషన్ నుండి దేవాలయాలకు ప్రయాణం పూర్తిగ ఉచితం. ప్రతి రైలు లో 718 మంది ప్రయాణికులు ఉంటారు. ప్రతి 70 మందికి




ఇద్దరు కోర్డినెటర్లు అందుబాటులో ఉండి అన్ని సావకార్యాలు సమకురుస్తారు. కోచ్ కి ఒక సెక్యూరిటీ గార్డ్ అలాగే రైలు లో సీసీ కెమెరాలతో కూడిన భద్రత ఉంటుందని తెలియజేశారు. టికెట్ బుక్ చేసుకోవాలి అనుకునే వారు వివరాలకు 9701360701, 9281030712, 9281495845, 9281030749, 9281030750 లకు సంప్రదించాలని మరిన్ని వివరణలకు www.irctctourism.com వెబ్సైట్ ని సంప్రధించాలని. ఐఆర్సిటిసి టూరిజం జాయింట్ జనరల్ మేనేజర్ డీ ఎస్ జీపీ కిషోర్ ఒక ప్రకటనలో తెలిపారు.

# 31న 25 వసంతాల సభను విజయవంతం చేయాలి

- హెచ్-143 నారాయణఖేడ్ అధ్యక్షులు అమృతం



**నారాయణఖేడ్, మే 27 (సిరి న్యూస్)** : నారాయణఖేడ్ టీజేఎప్ 25 వసంతాలు పూర్తిచేసుకున్న సందర్భంగా 31 న హైద్రాబాద్ జలవిహార్ లో జరిగే 25 వసంతాల మహా సభలను విజయవంతం చేయాలని హెచ్-143 నారాయణఖేడ్ అధ్యక్షులు అమృతం, కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 31న హైదరాబాద్‌లో జరిగే మహాసభల వాల్ పోస్టర్ ను టీయూడబ్ల్యుజె ఎహ -143 నారాయణఖేడ్ ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ లో మంగళవారం ఆవిష్కరించారు.. హెచ్,143 జర్నలిస్టు సంగం మిత్రులు యూనియన్ సభ్యులు భారీఎత్తున తరలివచ్చి 25 వసంతాల సభను విజయవంతం చేయాలని ఆయన కోరారు. ఈకార్యక్రమంలో టీయూడబ్ల్యూజే హెచ్-143 ఉపాధ్యక్షులు పరమేష్. శ్రీకాంత్, రాజు, మాణిక్, డనియల్, రాములు, రమేష్, సునీల్ పాల్గొన్నారు.


# మందుబాబుల అడ్డాగా.. ప్రభుత్వ పాఠశాల

- ప్రభుత్వ పాఠశాలలో అడ్డగా మార్చుకుని జల్సాలు
- తలుపులు పలగల గొట్టి



**గుమ్మడిదల, మే 27 (సిరి న్యూస్)** : ప్రభుత్వ పాఠశాల అసాంఘిక కార్యక్రమాలకు అడ్డగా మారింది.. వేసవి సెలవులు సమీపించడంతో ప్రభుత్వం పాఠశాలలకు సెలవులు ప్రకటించిన విషయం తెలిసింది.. ఇదే అదునుగా బావించిన కొందరు మందుబాబులు గుమ్మడిదలలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను అడ్డగా మార్చుకుని ఇబ్బందులకు గురిచేస్తున్నారని స్థానికుల వాపోతున్నారు.. సేవించిన మద్యం బాటిళ్లు పాఠశాల గదిలోనే వదిలివెళ్లిపోతున్నారని... అటుగా వెళ్లిన వారిపట్ల దురుసుగా ప్రవర్తిస్తూ నానా హంగామా సృష్టిస్తున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు.. స్థానిక పోలీస్‌లు గస్తీ నిర్వహించి మందుబాబుల ఆగడాలను అరికట్టి తగు చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు....

## పటాన్ చెరు డీఎస్పీకి శుభాకాంక్షలు తెలిపిన మాణిక్ యాదవ్



**గుమ్మడిదల, మే 27 (సిరి న్యూస్)** : పటాన్‌చెరు నూతన డీఎస్పీగా బాధ్యతలు చేపట్టిన ప్రభాకర్ ను బీఆర్ఎస్ నాయకులు ఐలాపూర్ మాణిక్ యాదవ్, పటాన్ చెరువు కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్ తో మర్యాదపూర్వకంగా కలిసి అభినందనలు తెలిపారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ... స్నేహపూర్వక వాతావరణంలో ప్రజాప్రతినిధులు, పోలీసుల మధ్య పరస్పర సహకారంతో ముందుకెళ్లాలన్నారు.. శాంతి భద్రతల పరిరక్షణలో విజయవంతమైన పదవి కాలాన్ని కొనసాగించాలని కోరారు. శాంతిభద్రతల పరిరక్షణ యువత అభివృద్ధి నేరాల నియంత్రణ మహిళల భద్రత వంటి తదితర అంశాలపై చర్చించడం జరిగింది. ఈకార్యక్రమంలో సత్యనారాయణ, సుల్తాన్‌పూర్ శివశంకర్, అజ్మత్, సతీష్, కళ్యాణ్, మహేష్ పాల్గొన్నారు.